Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
సంపుటి : 4 సంచిక : 132
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
శనివారం 11, నవంబర్-2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## మేడి పండు మేడి గడ్డ



4లో..

## దేశ ప్రజల జీవితాలు మర్చేదే కులగణన

- దేశవ్యాప్తంగా కులగణన చేపడతాం
- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ ప్రకటన



సాత్నా,నవంబర్10 : దేశ ప్రజల జీవితాలను మార్చేందుకు కులగణన చాలా కీలకమన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దీనిని ఓ విప్లవాత్మక ముందడుగుగా అభివర్ణించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మధ్యప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని సాత్నాలో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ఒబిసి సామాజిక వర్గంనుంచి వచ్చిన తనను దేశ ప్రధానిగా ఎన్నుకున్నారని చెప్పుకునే నరేంద్ర మోడీ ఆ సంగతిని ఇప్పుడు ఎందుకు ప్రస్తావించడం లేదని ఆయన ప్రశ్నించారు. మోడీ ధరిస్తున్న ఒక్కో సూటు లక్షల విలువ చేస్తుందని? అలాంటిది ఒకసారి ధరించిన సూటును ఆయన మరోసారి ధరించడం ఎ;తి?పడైనా చూశారా? అని ప్రశ్నించారు. తాను మాత్రం ఓ తెల్లరంగు చొక్కా లేదంటే టీ షర్టు ధరిస్తానని చెప్పుకున్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోవడానికి ఎన్‌డిఎ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి మిగతా 2లో..

# తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

- కెసిఆర్‌కు రెండుచోట్లా ఓటమి ఖాయం
- అవినీతి బిఆర్ఎస్‌ను అంతమొందించండి
- తెలంగాణలో కాంగ్రెస్ హామీలను అమలు చేస్తాం
- కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి
- అవినీతి సొమ్ముతో కెసిఆర్ రాజ్యం ఏలుతున్నారు
- మోడీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బిజెపి ఖేల్ ఖతం
- కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సిఎం సిద్దరామయ్య



కామారెడ్డి,నవంబర్10 : తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం..కెసిఆర్‌కు రెండుచోట్లా ఓటమి ఖాయం..అవినీతి బిఆర్ఎస్‌ను అంతమొందించండి..తెలంగాణలో కాంగ్రెస్ హామీలను అమలు చేస్తాం. కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి..అవినీతి సొమ్ముతో కెసిఆర్ రాజ్యం ఏలుతున్నారు. మోడీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బిజెపి ఖేల్ ఖతం.. అని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సిఎం సిద్దరామయ్య అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ కీలకమైన వ్యూహాలను అమలు చేస్తోంది. కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నేడు నామినేషన్ వేయగా, ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిర్వహించింది. ఈ సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కర్ణాటక సీఎం సిద్దరామయ్య కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తమ ఆరు గ్యారంటీలను తక్షణం అమలు చేస్తామని సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. ఇప్పటికే కర్ణాటకలో 5 గ్యారంటీలు అమలవుతున్నాయో లేదో చూడాలని కేసీఆర్‌కు చెప్పారు. కేసీఆర్ కర్ణాటకకు వస్తే దగ్గరుండి చూపిస్తామని అన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీ స్కీంలను పక్కాగా అమలు చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ కు బీజేపీకి తేడా ఏమీ లేదని, బీఆర్ఎస్.. బీజేపీ బీ టీం అని ఆరోపించారు. తెలంగాణకు మోదీ 100 సార్లు వచ్చినా బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ప్రధాని మోదీ 48 సభలు పెట్టారని, రోడ్ షోల్లో విపరీతంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. అయినా కూడా ప్రధాని మోదీ ప్రచారం చేసిన ప్రతి చోట కాంగ్రెస్ పార్టీనే గెలిచిందని అన్నారు. మిగతా 2లో..

## కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ ప్రకటన



- అధికారంలోకి రాగానే తెలంగాణలో కులగణన
- ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్ల ఖర్చు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు
- గౌడన్నలకు వైన్‌షాపుల్లో 25శాతం కేటాయింపు
- ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులం ఏర్పాటు
- జనగామకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం
- బిసి డిక్లరేషన్ ప్రకటనలో సిద్దరామయ్య, రేవంత్, షబ్బీర్, కోదండరామ్

వివరాలు 2లో..

## కేటీఆర్ షాడో సిఎంగా అధికారం చెలాయింపు

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ఓడించాల్సిందే
- ఈ రెండు పార్టీలతో తెలంగాణకు నష్టం
- సిరిసిల్ల ప్రచారంలో బండి సంజయ్ పిలుపు



సిరిసిల్ల,నవంబర్10 : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,కరీం నగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రచారాన్ని ఉధృతం చేశారు. వివిధ ప్రాంతాల్లో ఆయన బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. రాబోయేది బిజెపి ప్రభుత్వం అని, బిసి వ్యక్తి ముఖ్యమంత్రి కాబోతున్నారని అన్నారు. సిరిసిల్లలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై విమర్శలు గుప్పించారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు అవినీతిపరులని అంటూ విమర్శలు గుప్పించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మచ్చలేని బీసీ నాయకుడు సీఎం అవుతారు. కేటీఆర్... నిన్ను సీఎంగా ప్రకటించే దమ్ముందా మీ అయ్యకు. బీసీని సీఎం చేస్తామంటే గుణం ముఖ్యమని బీసీలను అవమానిస్తావా?. కేటీఆర్ షాడో సీఎం... సిరిసిల్లలో సామంత రాజుల పాలన సాగుతోందన్నారు. చినుకులు పడితే మునిగిపోయే సిరిసిల్ల. ఎంపీ ఎన్నికల్లో మాదిరిగా సిరిసిల్లలో సైలెంట్ ఓటింగ్ తథ్యం. రాణి రుద్రమ గెలుపు ఖాయం.' అని బండి సంజయ్ అన్నారు. రాణిరుద్రమ నిఖార్సయిన తెలంగాణ బిడ్డ అన్నారు. ఆమెను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మిగతా 2లో..

## లోపభూయిష్టంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్

- బీజేపీ ఐడియాలజీతో మైనారిటీ డిక్లరేషన్
- బిసిలకు, ముస్లింలకు మధ్యచిచ్చు పెట్టే యత్నం
- కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు
- విమర్శలు గుప్పించిన మంత్రి కెటిఆర్



హైదరాబాద్,నవంబర్10 : కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ లోపభూయిష్టంగా ఉన్నదని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ ఐడియాలజీతో మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం మిగతా 2లో..

## దిక్కుతోచని స్థితిలో ఒంటరిగా మిగిలిన తుల ఉమ

3లో..

- బిజెపిలో కూడా ధన, కుల బలం కావాలా ?
- వామపక్ష ఉద్యమాల నేపాథ్యమే కారణమా?





## ముగిసిన నామినేషన్ల ఘట్టం

**భారీగా నామినేషన్ల దాఖలు..కామారెడ్డిలో రేవంత్ నామినేషన్**

హైదరాబాద్,నవంబర్10 : తెలం గాణలో నామినేషన్ల ఘట్టం ముగి సింది. మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగియగా, గడువు లోపు సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు లైన్ లో ఉన్న అభ్యర్థులను అధికారులు అనుమతించారు. కామారెడ్డిలో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకూ విత్ డ్రాకు అవకాశం ఉంది. ఈ నెల 30న పోలింగ్ జరగనుండగా, డిసెంబర్ 3న ఫలితాలు విడుదల మిగతా 3లో..

## ప్రజానాడి




## అభ్యర్థుల విజయంలో బూత్ కమిటీ సభ్యులదే ప్రధాన భూమిక

**సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్**

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి నవంబర్ 10 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) : ఎన్నికల్లో అభ్యర్థుల విజయంలో బూత్ కమిటీ సభ్యులదే ప్రధాన భూమిక అని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ బూత్ కమిటీ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఎన్నికలు వచ్చాయి అంటే గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీ ప్రతినిధులు ఓటర్లతో మాట్లాడే విషయాలను పరిగణలోకి తీసుకొని ఓట్లు వేయిస్తుంటారని చెప్పారు. మండల, గ్రామ స్థాయిలో ప్రజాప్రతి నిధులు ఉన్నప్పటికీ బూత్ స్థాయిలో ఉన్నవారిదే ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయించడంలో మాత్రమే ప్రజా ప్రతినిధులు ముందుంటారని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలలోనూ బూత్ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేస్తున్నామని మిగతా 3లో..

## వేములవాడ బీజేపీ లో మారిన రాజకీయ సమీకరణాలు

- ముందుగా ప్రకటించిన తుల ఉమకు మొండిచేయి
- నామినేషన్ చివర క్షణంలో చెన్నమనేని వికాస్ కు బీ ఫారం
- కన్నీళ్లు పెట్టుకున్న తుల ఉమ
- ఇన్నాళ్లూ పోరాడిన వర్గంతోనే మళ్ళీ పోరాటానికి సిద్ధమా?



వేములవాడ /కోరుట్ల నవంబర్ 10 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి)

వేములవాడ నియోజకవర్గ బీజేపీ లో రోజుకొక తీరుగా మారుతున్న రాజకీయ సమీకరణాలు కార్యకర్తలలో, నాయకులలో అయోమయాన్ని సృష్టిస్తున్నాయి. బీజేపీకి మొదటినుండి నియోజకవర్గంలో అంతగా పట్టు లేదు. అయినా గత ఐదారేళ్లుగా తుల ఉమ తన పట్టు పెంచుకొన్నారు. అదే బజపకీ బలం అనుకొన్నారు. ఈ ఎన్నికలలో నైనా పట్టు సాధించాలని బీజేపీ అధిష్టానం ఆచి, తూచి అడుగులు వేసింది. చివరి క్షణంలో తుల ఉమను కాదని వికాస్ వైపు బిజేపి మొగ్గడం అక్కడి రాజకీయ ఆధిపత్యల సామాజిక వర్గం గురించి తెలిసిన వారికి ఆశ్చర్యం కలిగించలేదు. వారిని కాదని తుల ఉమకు టిక్కట్టు ఇవ్వడం పార్టీ చేసిన సాహసమే అయినా, గెలిచే బీసీ అభ్యర్థిని ఎన్నుకొన్నారని అనుకొన్నారు. చెన్నమనేని వికాస్ మాజీ గవర్నర్ పార్టీలో సీనియర్ నాయకుని కుమారుడు కావడం వల్ల ఆయనకే టికెట్ వస్తుందని అందరు అనుకున్నారు. ఆ క్రమం లోనే బీజేపీ టికెట్ కొరకు చివరి వరరకు వికాస్, తుల ఉమ పోటీ పడడంతో, ఎవరికైతే టికెట్ ఇస్తే గెలుస్తారోనని మల్ల గుల్లలు పడిన తర్వాత బీఆర్ఎస్ నుండి పార్టీలో చేరిన బీసీ మహిళా తుల ఉమ కు టిక్కట్టు కేటాయించినట్లు ప్రకటించారు. నూతనంగా పార్టీలో చేరిన, మాజీ గవర్నర్ కొడుకు చెన్నమనేని వికాస్ కు చివరి నిమిషంలో ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండా బి ఫామ్ ఇచ్చారు. ఒక దశలో వేములవాడ నియోజకవర్గం లో బీజేపీ పోటీ చేస్తుందా అన్న సందేహాలు కూడా వ్యక్తమయ్యాయి. అనూహ్యంగా ఇన్ని రోజుల కసరత్తు తర్వాత అధిష్టానం ఈ నెల ఏడవ తేదీ నాడు తుల ఉమ పేరును ప్రకటించిన టిక్కట్టును నామినేషన్ వేసే సమయంలో తుల ఉమను కాదని, వికాస్ కు బి ఫామ్ ఇవ్వడంతో నియోజక వర్గంలోని బి సి వర్గాలు నివ్వెరా పోతున్నాయి. నిన్న కథలాపూర్ లో తుల ఉమ బీజేపీ మిగతా 3లో..

### వేములవాడ బీజేపీ లో మారిన

# రాజకీయ సమీకరణాలు

(మొదటిపేజీ తరువాయి)



పార్టీ కార్యాలయం కూడ ప్రారంభించి బీజేపీ పేర డమ్మీ నామినేషన్ వేశారు. కానీ అప్పటికి బీ ఫారం ఆమెకు ఇవ్వలేదు ఈ రోజు బీ ఫారం తనకే వస్తుందని తుల ఉమ నామినేషన్ వేద్దామని భారీ ర్యాలీ తో వెళు తుండగా చివరి నిమిషంలో అనూహ్యంగా బీ ఫారం చెన్నమనేని వికాస్ కు ఇవ్వడంతో వికాస్ నామినేషన్ వేశారు. ఈ పరిణామం తో ఖంగు తిన్న తుల ఉమ కన్నీళ్లు పెట్టుకున్నారు ఆమె మీడియాతో మాట్లాడుతూ నేను ఎవరికి ద్రోహం చేయలేదని, పార్టీ విధానాలకు ఎప్పుడు వ్యతిరేకంగా ప్రవర్తించ లేదని, ఈ విధంగా జరుగడం నిరాశ కల్గిం చిందని అన్నారు.ఈ సంఘటన తో బీసీ సామాజిక వర్గం వేరే పార్టీ ల వైపు చూస్తున్నట్లు, అస లు వేములవాడ బీజేపీలోఏమిజరుగుతుందో అని పార్టీ కార్యకర్తలు ఆయోమయంలో ఉన్నారు.

### విలువలేని నాలుగు దశాబ్దాల ప్రజా జీవితం

వామపక్ష ఉద్యమాలలో, భారతీయ రాష్ట్ర సమితిలో గత నాలుగు దశాబ్దాలుగా పనిచేసిన బీసీ నేతగా, ప్రజల్లో గత ఐదారు సంవత్సరాలుగా తనకంటూ ఒక వర్గాన్ని తయారు చేసుకొన్న తుల ఉమాకు టిక్కట్టు చినట్లే ఇచ్చి, వెనిక్కి తీసుకోవడంతో కలత చెందిన బీసీ వర్గాలఉ దీన్ని తీవ్రంగా హందిస్తున్నాయి. యాదవ సంఘాలు, గొల్ల కుర్మా సంఘాల నాయకులు బిజేపి కి వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తూ, బిజేపి ని ఓడించాలని భావిస్తున్నాయి. వేములవాడ, కోరుట్ల జగిత్యాల నియోజకవర్గలలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీకి అనుకూలంగా పనిచేస్తామని యాదవ మరియు గొల్ల కుర్మా సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేస్తుండగా, మరి కొందరు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని తుల ఉమాపై ఒత్తడి తెస్తున్నట్లు తెలుస్తుంది.

### ఇన్నాళ్ళూ పోరాడిన వర్గంతోనే మళ్ళీ పోరాటానికి సిద్దమా?

ఇరవై ఏళ్ళకు పైగా వామపక్ష ఉద్యమాలలో పనిచేసి, ఇక్కడి దొరలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత, మారిన పరిస్థితులలో, తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితురాలై అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి, ఇప్పటి భారతీయ రాష్ట్ర సమితి చేరి ఆ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షురాలిగా పనిచేసిన ఉమా, 2018 లో వేములవాడ టిక్కట్టు ను ఆశించారు.అప్పుడు టిక్కట్టు దొరకకపోవడం, ఆటారువాటి పరిణామాలలో ఈటల రాజేందర్ తో పాటు బిజేపిలోచేరారు.ముందు నుండి తాను నమ్మిన సిద్దాంతలకు వ్యతిరేక మైన, తాను ఉద్యమ సమయంలో పోరాడిన బిజేపి లో చేరే సమయంలోనే ఎంతో మంది ఆమెనిర్ణయాన్ని ప్రశ్నించారు.కానీరాజకీయాలు,ప్రజాఉద్యమాలు వెరనే ధోరణిలో అందరికీ నచ్చచెప్పిన ఉమా, మొదటి నుండి వేములవాడ టిక్కట్టు తనకే వస్తుందనే గట్టి నమ్మకంతో, నియోజకవర్గంలో గ్రామాలు తిరుగుతూ, తన బలాన్ని పెంచుకొన్నారు. మారిన బిజేపి వ్యూ హంలో తుల ఉమాకు టిక్కట్టు రాకపోవచ్చని ఎంత మంది సన్నిహితులు చెప్పిన, ఈటల రాజేందర్ పై ఉన్న నమ్మకం, గత రెండేళ్లలో పార్టీలో తన పనితనం చూసిన పెద్దలు తప్పక తనకే టిక్కట్టు ఇస్తారని నమ్మింది. చివరికి మూడవ జాబితాలో, 7 వ తేదీన ఆమె ప్రయాఉను ప్రకటించిన బిజేపి అధిష్టానం, నామినేషన్ చివరి రోజు 10 వ తేదీ ఉదయం ఆమెకు బదు లుగా, చెన్నమనేని వికాస్ కు బి ఫామ్ ఇవ్వడంతో ఆమె నివ్వరా పోయి, నిశ్చేష్టురాలయ్యారు.

## దిక్కుతోచని స్థితిలో ఒంటరిగా మిగిలిన తుల ఉమ

(మొదటిపేజీ తరువాయి)

వేములవాడ నవంబర్ 10 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) : నామినేషన్ వేయడానికి అంగబలాన్ని సమకూర్చుకొని బయలుదేఏరిన సమయంలో, వేములవాడ బిజేపి అభ్యర్థిత్వాన్ని మార్చడంతో ఎన్నాళ్లుగానో ఈ నియోజకవర్గంలో పనిచేసిన తుల ఉమ బేలగా, పద్మవ్యూహంలో చిక్కుకొన్న అభిమన్యునిలా ఒంటరిగా రోదించడం మినహా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంది పోయారు.గల్లీ నుండి డిల్లీ వరకు బలం ఉన్న బలమైన వర్గాన్ని ఎదుర్కొంటూ, క్షేత్ర స్థాయిలో పార్టీని నిర్మించుకొన్న బీసీ నాయకురాలు తుల ఉమ, చివరిక్షణంలో ఏమి చేయాలో పాలుపోక, పత్రికల వారై ముందు కన్నీళ్ళు పేటఉకొన్నారు. గత రెండేళ్లుగా పార్టీకి చేసిన సేవా లన్నీ వృధానేనా అంటూ, గత నాలుగు దశాబ్దాలుగా ఏ దొరలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడానో, అదే దొర్లా చేతిలో ఈ రోజు ఓడిపోయాననే భయంతో, వామపక్ష ఉద్యమాలలో పని చేసిన తాను బిజేపి లో చేరడాన్ని ఎంత మంది వ్యతిరేకించినా, రాజకీయాల్లో మార్పులు తప్పవనే భావనతో, చిత్తశుద్దితో పార్టీలో చేరి పనిచేశానని, దానికి ప్రతిఫలంగా ఈ రోజు ఇచ్చిన టిక్కట్టును లాక్కొన్నారని ఆవేదన చెందారు. ఎల్లవేళలా ప్రజలలో ఉండే, ప్రజలకు సేవ చేసే తనను కాదని, ఇతరులకు టిక్కట్టు ఇవ్వడం బాదలిగిస్తుందని ఆమె తన ఆవేదనను వెలిబుచ్చారు.

### బిజేపిలో కూడా ధన, కుల బలం కావాలా ?

ఈ నియోజక వర్గంలో డిపాజిట్ సాధించే స్థితిలో లేని బిజేపి, ఇటీవలి కాలంలోని అన్నీ సర్వేలలో బిజేపి గెలిచే అవకాశం ఉందనే ఫలితాలు వెలువడ్డాయని, అందుకే చివరి క్షణంలో తన టిక్కట్టు మారచారెమోననే అనుమానం వ్యక్తం చేస్తూ, తాను ఖచ్చితంగా పోటీలో ఉంటానాయి చెప్పుకొచ్చారు. కానీ ఉపసంహరణల కొరకు మర్ ఐదు రోజుల గడువు ఉంది. ఆలోగా ఏమైనా జరగ వచ్చు. ఆమె నమ్మిన ఈటల రాజేందర్ ఆమెకు ఎలాంటి న్యాయం చేస్తాడోనాని పరిశీలకులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి అయిన ఈటల రాజేందర్ వెంట వచ్చిన ఇద్దరు భారతీయ రాష్ట్ర సమితి నాయకులలో ఒకరైన ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి బాన్సువాడ నుండి పోటీ చేస్తున్నారు.

### వామపక్ష ఉద్యమాలనే పధ్యమే కారణమా?

ఆమె గతంలో వామపక్ష ఉద్యమాలలో పనిచేసి, బిజేపిని వ్యతిరేకించడాన్ని చూపి ఇప్పుడు టిక్కట్టు నిరాకరించినట్లు కూడా చెప్పుకొంటున్నారు. ఈటల వెంబడి ఒంటరిగా మిగిలిన తుల ఉమ పరిస్థితి త్రిశంఖు స్వర్గమలా మారింది. ఆమెకు వెనకా ముందు బలమైన సామాజిక వర్గం, ధన బలం లేకపోవడం, బీసీ నాయకురాలు కావడమే ఆమె దురాదృష్టమని అనుకొంటున్నారు. కానీ ఆమె స్వతంత్రంగా పోటీలో నిలబడగలిగితే, గెలిచే అవకాశాలు కూడా ఉన్నాయని నామినేషన్ వేసిన ఒకరిద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఆమెకు అనుకూలంగా విరమించుకోవచ్చని అక్కడి ప్రజలు భావిస్తున్నారు.

## అభ్యర్థుల విజయంలో బూత్ కమిటీ సభ్యులదే ప్రధాన భూమిక

(మొదటిపేజీ తరువాయి)

గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలుకుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. బూత్ కమిటీ ప్రతినిధుల ఉత్సాహం చూస్తుంటే ధర్మపురి నుంచి తాను తప్పక విజయం సాధిస్తానన్న విశ్వాసం ఉందన్నారు. గ్రామస్థాయిలో మరో సారి బూత్ కమిటీ సభ్యులు అంతా గ్రామస్తులను అభివృద్ధి చేస్తున్న అభ్యర్థికి ఓటు వేయించేలా చైతన్య పర్చాలని కోరారు.తన నామినేషన్ సందర్భంగా హాజరైయిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్పూర్తి తో ఈ నెల 30న జరగనున్న ఎన్నికలో ప్రతీ ఒక్కరి తో ఓటు వేయించి తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాల్సిన బాధ్యత బూత్ కమిటీ సభ్యులపై ఉంద న్నారు. ఈ సమావేశంలో మేధా స్పోకెన్ ఇంగ్లీష్ నిర్వాహకులు చిరంజీవి మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థి మెజారిటీ విజయం సాధించాలంటే ఏమి చేయాలో వివరించారు. ధర్మపురి నియోజక వర్గం పరిధిలోని మండల పరిషత్ అధ్యక్షులు, జెడ్పిటిసి సభ్యులు, పి.ఏసి.ఎస్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ లు. బీఆర్ ఎస్ మండల, గ్రామ శాఖా అధ్యక్షులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# కామారెడ్డి భూములు కొల్లగొట్టే కుట్ర

- కెసిఆర్ అందుకే ఇక్కడి నుంచి పోటీ
- తెలంగాణ భవిష్యత్ కామారెడ్డి ప్రజల చేతుల్లో
- కెసిఆర్‌ను మోసాన్ని అడ్డుకునేందుకే పోటీ
- ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీను కొని నాపై ఆరోపణలా
- కామారెడ్డి కాంగ్రెస్ సభలో రేవంత్ ఆరోపణలు
- కర్నాటక సిఎం సిద్దరామయ్యతో కలసి నామినేషన్ దాఖలు



కామారెడ్డి,నవంబర్10 : తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేది కామారెడ్డి ప్రజలేనని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. కామారెడ్డి కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ సభలో రేవం త్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పిం చారు. బిఆర్ఎస్‌కు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా చూస్తోందన్నారు. అంతకుముందు కామారెడ్డి ఆర్వో కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుక్రవా రం నామినేషన్ వేశారు. రేవంత్ రెడ్డి వెంట ఆర్వో కార్యాల యానికి కర్నాటక సిఎం సిద్ధరామయ్య వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ సభను నిర్వహించింది. ఇందులో రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ భవిష్యత్‌ను కామారెడ్డి ప్రజలు నిర్ణయించ బోతున్నారని, బిఆర్ఎస్‌కు ఇక్కడి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా చూస్తోంది. గజ్వేల్ ప్రజలను కేసీఆర్ పదేళ్లపాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కేసీఆర్ కన్నుపడింది.. అందుకే పోటీ చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మాది ఇదే ఊరని చెప్తున్నారు. కోనాపూర్‌లో నీ తల్లి గారి ఊరే అయితే ఆత్మహత్య చేసుకున్న రైతులను ఎందుకు ఆదుకోలేదదో ఎందుకు చెప్పలేదని నిలదీసారు. కామారెడ్డిని బంగారు తునక చేస్తా అంటున్న నువ్వు గజ్వేల్‌లో ఏం చేసినవో ఎందుకు చెప్పలేద న్నారు. గజ్వేల్ ప్రజలు నీకు అండగా ఉంటే కామారెడ్డికి ఎందుకు వచ్చినట్లని ప్రశ్నించారు. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్‌తో భూములు కొల్లగొట్టడానికి వస్తున్నారని, రైతులు ఇది గుర్తించాలని హెచ్చరించారు. షబ్బీర్ అలీ ఓడినా, గెలిచినా మీ వెంటే ఉన్నారు. గంప గోవర్ధన్ తన సీటు పోయిందని ఏడు స్తున్నారు. రెండుసార్లు సీఎం అయి లక్ష కోట్లు సంపాదించారు. ఆయన మనవడికి మంత్రి పదవి కోసం మరోసారి సీఎం అవుతాడట. కేసీఆర్‌ను బొంద పెట్టాలని కామారెడ్డిలో పోటీ చేస్తున్నానని అన్నారు. షబ్బీర్ అలీ, ఏఐసీసీ ఆదేశాల మేరకు ఇక్కడ నామి నేషన్ వేశాను. 40 మంది ఎమ్మెల్యేలను, 12 మంది ఎమ్మెల్సీ లను, ఇద్దరు ఎంపీలను కొన్న కేసీఆర్ నాపై ఆరో పణలు చేస్తాడా. ఈ కొనుగోళ్లపై సీబీఐ విచారణకు సిద్ధంగా ఉన్నా.. నువ్వు సిద్ధమా?. సీబీఐ కి లేఖ రాయి.. లేకపోతే కామారెడ్డిలో ముక్కు నేలకు రాయి. కామారెడ్డి ప్రజల సంక్షేమం, అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా అని రేవంత్ రెడ్డి అన్నారు.

# వేములవాడ బిజెపి అభ్యర్థి మార్పు

- తుల ఉమ స్థానంలో వికాస్‌రావుకు టిక్కెట్
- ఈటెలను కాదని బండికి లొంగిన అధిష్టానం
- పలుచోట్ల బిజెపి రెబల్ అభ్యర్థులు నామినేషన్లు



వేములవాడ,నవంబర్10 : వేములవాడ బీజేపీలో టికెట్ టెన్షన్ వీడింది. తొలుత ఈటల రాజేందర్ అనుచరురాలు తుల ఉమను అభ్యర్థిగా ప్రకటించింది. అయితే బీజేపీ ఎంపీ బండి సంజయ్ వికాస్ రావుకు టికెట్ కేటాయించాలనడంతో బీజేపీ అధిష్టానం సందిగ్ధంలో పడిపోయింది. మొత్తానికి టెన్షన్ అయితే వీడింది. మాజీ కేంద్రమంత్రి విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్ రావు బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసారు. ముందు తుల ఉమను బీజేపీ అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించి.. చివరి రోజు నిర్ణయాన్ని మార్చుకోవడంతో టెన్షన్ నెలకొంది. ఇప్పటికే ఆ స్థానం నుంచి తుల ఉమ నామినేషన్ కూడా వేసేశారు. అయితే తాజాగా వికాస్‌రావుకు బీజేపీ ఎంపీ బండి సంజయ్ బీఫామ్ ఇవ్వడం గమనార్హం. వికాస్‌రావు టికెట్‌పై బండి సంజయ్ గట్టిగా పట్టుబట్టడంతో అధిష్టానం మార్పు చేయక తప్పలేదు.వేములవాడ బీజేపీ టికెట్ దక్కకపోవడంతో తుల ఉమ కన్నీళ్లు పెట్టుకున్నారు. చివరి నిమిషంలో బీజేపీ అగ్రనాయత్వం అభ్యర్థిని మార్చడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మహిళలకు పార్టీలో గౌరవం లేదని, వేములవాడలో కచ్చితంగా పోటీ చేస్తానని తుల ఉమ స్పష్టం చేశారు. అభ్యర్థిని మార్చినట్లు కనీసం సమాచారం ఇవ్వలేదని తెలిపారు. ఈటెలతో పాటు ఆమె బిజెపిలో చేరారు. గతంలో కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. మొదట వేములవాడ బీజేపీ అభ్యర్థిగా తుల ఉమ ఉన్నారు. చివరి నిమిషంలో మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కుమారుడికి వేములవాడ బీజేపీ టికెట్ ఇవ్వడంపై తుల ఉమ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీలో మహిళా నేతల కన్నీరు పెట్టుకుంటున్నారు. టికెట్ దక్కకపోవడంతో పలుచోట్ల రెబల్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. ఈ రోజు నామినేషన్ల స్వీకరణకు చివరిరోజు కావడంతో భారీ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. చివరి నిమిషంలో బీజేపీ అగ్రనాయత్వం అభ్యర్థులను మార్చడంతో బీజేపీలో మహిళా నేతల కన్నీరు పెట్టుకుంటున్నారు. టికెట్ దక్కకపోవడంతో పలుచోట్ల రెబల్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మెన్న నిర్మల్ రమాదేవి.. నేడు వేములవాడలో తుల ఉమ, కంటోన్మెంట్‌లో రజనీ టికెట్ దక్కకపోవడం ఆవేదన చెందుతున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీటును గణెళిష్ నారాయణ్‌కు ఇవ్వడంపై తీవ్ర అసంతృప్తిలో బీజేపీ ఆశావాహులు ఉన్నారు. రాష్ట్ర నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్ లు మోసం చేశారని కన్నీళ్లు పెట్టుకున్నారు. కంటోన్మెంట్ బీజేపీ నేత రామకృష్ణ బ్రోకర్ మాదిరి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుడి జేబులో కిషన్ రెడ్డి, ఎడవ జేబులో లక్ష్మణ్ ఉన్నాడని గణెళిష్ చెప్తున్నాడని, టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు కన్నీళ్లు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన గణెళిష్ నారాయణ్‌కు రాత్రికి రాత్రే బీజేపీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. బీజేపీ బహిరంగ సభలకు మైక్ సెట్‌లు పెట్టే రామకృష్ణ అనే బ్రోకర్ వల్లనే ఇదంతా జరిగిందని ఆవేదన చెందుతున్నారు. తమ పార్టీ పెద్దలు కనీసం తమకు చెప్పకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ టికెట్ ఆశించి నేతలు భంగపడ్డారు.చివరి నిమిషంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మార్చడంతో పలుచోట్ల రెబల్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ ప్రకటన

- జనగమాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం
- బిసి డిక్లరేషన్ ప్రకటనలో సిద్దరామయ్య, రేవంత్, షబ్బీర్, కోదండరామ్

కామారెడ్డి,నవంబర్10 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కుల గణన నిర్వహించి జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. బీసీ–డీలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ లోకి మారుస్తామని, నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. శుక్రవారం కామారెడ్డి లో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది. కర్నాటక సీఎం సిద్దరామయ్య, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీతో, టీజేఎస్ చీఫ్ కోదండరామ్, కమ్యూనిస్టు ముఖ్య నేతలతో పాటు పలువురు నాయకులు హాజరైన ఈ సభలో బీసీలకు కీలక హామీలు ఇచ్చింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచుతామని, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడంతో పాటు వైన్ షాపులో గౌడ్లకు ప్రస్తుతం ఇస్తున్న 15 రిజర్వేషన్ 25 శాతానికి పెంచుతామని పేర్కొంది. జనగామ జిల్లాను సర్వాయి పాపన్న సర్దార్ పాపన్న పేరు పెడుతామని, ఐదేళ్లలో బీసీల అభివృద్ధి కోసం లక్ష కోట్ల ఖర్చు చేస్తామని, రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తమని హామీ ఇచ్చింది. ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బీసీ సంక్షేమ శాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు.బీసీ సబ్ ప్లాన్ ను ప్రవేశపెట్టనున్నట్టుగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఐదేళ్లలో బీసీల అభి వృద్ధికి లక్ష కోట్లను ఖర్చు చేయనున్నట్టుగా కాంగ్రెస్ వివరించింది.బీసీ కార్పోరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రుణ సౌకర్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. చేనేత కార్మికులకు 50 ఏళు దాటితే పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హస్తం పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ తెలిపింది.

బీసీ డిక్లరేషన్ లోని అంశాలు:

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంపు.
బీసీలకు రాజకీయంగా మరిన్నీ అవకాశాలు.
ప్రతి మండలంలో బీసీలకు ప్రత్యేక గురుకులాలు.
ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి రూ.లక్ష కోట్లు.
50ఏళ్లు దాటిన పద్మశాలీలకు పించన్ సౌకర్యం.
మహాత్మ జ్యోతి బాపులే సబ్ ప్లాన్ కింద ప్రతి ఏటా రూ.20వేల కోట్లు.
జిల్లా కేంద్రాల్లో బీసీలకు ప్రత్యేక భవనాలను నిర్మాణం.
విశ్వకర్మలు, మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.
గద్వాల్, సిరిసిల్ల, నారాయణ్ ఖేడ్ లో పవర్ లూమ్స్ ఏర్పాటు
రజకుల కోసం రూ.10 లక్షల సబ్సిడీ.
కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు.వెనుకబడిన వర్గాల పిల్లల కోసం రూ.10 లక్షల రుణం సాయం. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ పెంపు
వైన్స్ టెండర్లలో గౌడ్స్ రిజర్వేషన్ మరింత పెంపు

# తెలంగాణలో ముగిసిన నామినేషన్ల ఘట్టం

(మొదటిపేజీ తరువాయి)

కానున్నాయి. చివరి రోజున రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద కోలాహలం నెలకొంది. చివర రోజైన శుక్రవారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం ఒక్కరోజే 1133 నామినేషన్లు దాఖలు కాగా, నిన్నటి వరకూ 2478 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. చివరి రోజు వెయ్యి వరకూ నామినేషన్లు దాఖలైనట్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు, బీఫామ్ సమర్పణకు సైతం గడువు ముగిసింది. బీ – ఫామ్ సమర్పించని అభ్యర్థులను ఎన్నికల సంఘం స్వతంత్య్ర అభ్యర్థులు గా ప్రకటించనుంది. అలాగే, నామినేషన్లు వేసిన సమయంలో వందకు పైగా అభ్యర్థులు అఫిడవిట్స్ సమర్పించలేదు. వీరికి రిటర్నింగ్ అధికారులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు మొత్తం 2,644 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే, తాజా ఎన్నికల్లో ఈ సంఖ్య ఎక్కువయ్యే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణలో ఈ నెల 30న పోలింగ్ జరగనుండగా, 3.17 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తెలంగాణ ఎన్నికల సందర్భంగా అధికార బీఆర్ఎస్ 119 నియోజకవర్గాల్లో ముందుగానే బీఫామ్స్ ఇచ్చి సన్నద్ధం చేసింది. కాంగ్రెస్ 118 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టగా పొత్తుల్లో భాగంగా ఓ స్థానాన్ని సీపీఐకు కేటాయించింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇవాళ కామారెడ్డిలో నామినేషన్ వేశారు. గురువారం రాత్రి కాంగ్రెస్ తుది జాబితా విడుదల చేయగా, బీజేపీ శు క్రవారం ఉదయం అభ్యర్థుల తుది జాబితాను ఖరారు చేసింది. 8 స్థానాలు జనసేనకు కేటాయించగా 111 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. కాగా, ఈ జాబితాలోనూ గందరగోళం నెలకొంది. చివరి నిమిషంలో ఇద్దరు అభ్యర్థులను మార్చింది. నామినేషన్ల దాఖలుకు మరికొద్ది సేపట్లో సమయం ముగుస్తుందనగా వేములవాడ, సంగారెడ్డి అభ్యర్థులను మార్పు చేసింది. వేములవాడ అభ్యర్థిగా మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావు, సంగారెడ్డి అభ్యర్థిగా పులిమామిడి రాజును ఆ పార్టీ ప్రకటించింది. తొలుత వేములవాడ అభ్యర్థిగా తుల ఉమ, సంగారెడ్డి అభ్యర్థిగా దేశ్‌పాండేను భాజపా ప్రకటించగా.. తాజాగా మార్పులు చేసింది. అటు, కాంగ్రెస్ పార్టీలో సైతం చివరి రోజు నామినేషన్లలో గందరగోళం నెలకొంది. పటాన్ చెరు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధుకు తొలుత టికెట్ కేటాయించగా, టికెట్ ఆశించిన కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు ఆందోళనకు దిగారు. సీనియర్ నేత దామోదర రాజనర్సింహా సైతం దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తుది జాబితాలో కాటా శ్రీనివాస్ గౌడ్ కు అవకాశం కల్పించారు. దీంతో అసంతృప్తికి గురైన నీలం మధు బీఎస్పీ తరపున నామినేషన్ వేశారు. ఈ క్రమంలో ఆర్వో కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నారు. ఇరు వర్గాల వారు ఒకేసారి రావడంతో వివాదం నెలకొనగా, పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితి చక్కదిద్దారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన అనంతరం వెళ్లిపోయారు.

## సమస్యలపై పార్టీలను నిలదీయాలి

- ఏ పార్టీ విధానం ఏదో ప్రకటించాలి
- ఓటేసే ముందు నిలదీయడం అలవాటు కావాలి

హైదరాబాద్,నవంబర్10 : ఎన్నికల్లో ప్రచారానికి వచ్చే పార్టీలను ప్రజలు అనేక సమస్యలపై నిలదీయాలి. ఉద్యోగాల కల్పన, విద్య, వైద్యం, ఫీజులు వంటి సమస్యలపై నిలదీయాలి. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అంటూ మొదట్లో తెగ ఊదరగొట్టిన కేసీఆర్ ప్రభుత్వం తర్వాత ఆచరణలో గానీ, పార్టీ ఎజెం డాలో గానీ ఆ ప్రస్తావన మళ్ళీ తీసుకురాలేదు. ఏకీకృత విద్యను తీసుకుని వస్తామని చెప్ఇప కులాల వారీగా గురుకులాలకు తెరతీసింది. తెలంగాణ వస్తే ప్రైవేటు విద్యా సంస్థలను రద్దుచేసి ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తాననీ, నిరుపేదల పిల్లలూ నా మనుమడూ ఒకే పాఠశాలలో ఒకే రకమైన విద్య పొందుతారనీ చెప్పిన కేసీఆర్ మాటల్లో ఆదర్శం నేడు ఎక్కడా కానరావడం లేదు. మధ్యాహ్న భోజన పథకానికి కేటాయిస్తున్న నిధుల ప్రకారం ఒక విద్యార్థికి రోజుకు ఐదు రూపాయలతో, నెలకు 200 రూపాయలతో పుష్టికరమైన ఆహారం ఎలా తింటాడో కేసీఆర్ చెప్పాలి. ఇప్పుడు మళ్లీ ఉదయం పూట అల్పాహారం అంటూ పేద విద్యార్థుల ఆకలితో ఆడుకుంటున్నాడు. అనేక స్కూళ్లను మూసేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీ ఉమ్మడి ఎపికన్నా మించిపో యింది. తల్లిదండ్రులు ఆందోళన చేసిన పట్టిం చుకోలేదు. డిఎస్సీ లేక నిరుద్యోగులు పడు తున్న గోసకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. రేషనలైజేషన్ పేరుతో అనేక ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి నిరుపేద విద్యా ర్థులకు విద్యను దూరం చేస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల ముందు పేద విద్యార్థులకు అంతర్జా తీయ స్థాయిలో విద్యను అందిస్తామని చెప్తున్నా వారి మేనిఫెస్టోలో విద్యకు స్థానంలేదు. కనీసం ఫీజు రియంబర్సు మెంట్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వ విద్యపై ఇంతటి నిర్లక్ష్యం చూపిస్తున్నవారు మూడోసారి అధికా రంలోకి రావడానికి మాత్రం శతవిధాల ప్రయ త్నిస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పుడు ఏం జరుగుతున్నదో ప్రతి విద్యార్థికీ, నిరుద్యోగికీ బాగా తెలుసు. ఇప్పటికి గ్రూప్ 1 ఎగ్జామ్స్ మూడోసారి రద్దయ్యాయి. ఏఈఈ, ఏఈ తదితర పరీక్షలు రద్దుతో, కోర్టు కేసులతో చిక్కుల్లో ఉన్నాయి. టీఎస్‌పీఎస్సీ అసమర్థత విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైంది. ప్రతి నోటిఫికేషన్ రద్దవుతూ, వాయిదా పడుతూ ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న నిరుద్యో గులను అయోమయంలోకి పడేస్తున్నాయి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ వైఫల్యాలు అంతాఇంతా కాదు. దీంతో వందలాది మంది నిరుద్యోగులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్న ప్రధాన నాయకులకు ప్రైవేటు యూనివర్సిటీ లు పెట్టుకోవడానికి అనుమతిలిచ్చి, ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేశారు. అక్కడ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలు భర్తీ చేయక పోవడంతో అవి నాణ్యతను కోల్పోయి మూతపడుతున్నాయి. విద్యార్థి, నిరుద్యోగులారా... పార్టీల మేనిఫెస్టోలను గమనించాలి. అవి ఎంతవరకు ఆచరణలో పెడతారనేది ఆలోచించాలి. ఇది ఎన్నికల సమయం కావడంతో గతంలో మోసపో యినట్టు మళ్లీ మోసపోకుండా ఆలోచన చేయాలి. పాలకులను నిలదీయాల్సిన సమయం ఇది. వృద్ధాప్య పింఛన్లు, రైతుబంధు, ఇప్పటికీ ఇవ్వని నిరుద్యోగ భృతి, అందరికీ అందని దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇం డ్లు, లక్ష రూపాయల బీసీ బంధు వంటి ఉచిత పథకాలకు ఆశపడి ఇంట్లో వాళ్ళతో ఓట్లు వేయిస్తే చివరకు మరోమారు మోసపోవడమే అవుతుంది. ఎన్నికలు ఏవైనా పార్టీలు ఏవైనా అందరినీ నిలదీయాల్సిందే. సమస్యలను ప్రస్తా వించి వారి అభిప్రాయాలను రాబట్టాలి.

# గోబెల్స్ ప్రచారాలను నిలదీయాలి !

తెలంగాణ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. పరస్పర విమర్శలతో ప్రచారం జోరందుకుంది. తెలంగాణలో మరోమారు అధికారంలోకి రావడానికి సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ బృందం బిజెపి, కాంగ్రెస్‌లపై ఎదురుదాడి చేస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆగం అవుతుందన్న ప్రచారమే బాగా చేస్తోంది. ప్రధానం గా కరెంట్, ధరణి,రైతుబంధు వంటి పథకాలపై కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెడుతోంది. అలాగే రేంవత్ రెడ్డి అవినీతి అంటూ కొత్త స్లోగన్ అందుకుంది. మరోవైపు ప్రధాని మోడీకి ప్రైవేట్ పిచ్చి పట్టిందని కూడా విమర్శలు చేస్తున్నారు. అయితే గత దశాబ్ద కాలంగా అంటే తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి చేపట్టిన పనులపై అధికంగా ప్రచారం చేసుకుంటూనే ..కాంగ్రెస్ బిజెపల నుంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి ఎదురు దాడికి దిగుతోంది. అయితే గత పదేళ్లుగా తాము అధికారంలో ఉన్నా చేయలేని పనులకు, చేస్తున్న విమర్శలకు కెసిఆర్ లేదా ఆయన కుటుంబం సమాధానం మాత్రం చెప్పడం లేదు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల నియామకాలు, రైతుల రుణమాఫీ వంటి విషయాలు చెప్పడం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్లు లీక్ కావడం, ఇంటర్ పరీక్షల అవకతవకలు,. ధరణి అవకత వకలు, మియాపూర్ భూముల వ్యవహారం వంటివాటి విషయాల్లో అస్సలంటే అస్సలు చెప్పడం లేదు. మేడిగడ్డ భద్రతపైనా ఎదురుదాడికి దిగుతోంది. ప్రధానంగా తెలంగాణ రావడానికి యువత ఆత్మార్పణాలు కారణం. వారంతా పోరాడితేనే తెలంగాణ వచ్చింది. వారంతా కష్టపడితేనే కెసిఆర్ గద్దెపై కూర్చున్నారు. జర్నలిస్టుల త్యాగాలు కూడా మరువలేనివి. కానీ వారిని కూడా మోసం చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కింది. ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎంగా ఉండగా ఇచ్చిన ఇల్లస్థలాలను వారికి అప్పగించాలని గతేడాది ఆగస్టులో సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా దానిని తుంగలో తొక్కారు. ఇక సుప్రీం తీర్పులకు ఈ ప్రభుత్వం ఏ మాత్రం గౌరవం ఇచ్చిందో తెలుసుకోవచ్చు. చిన్నామధ్య తరగతి పత్రికలను ఎండబెట్టి సొంత పత్రికలకు, ఇతర రాష్ట్రాల పత్రికలకు వందల కోట్లు దోచి పెట్టారు. పదవులన్నీ తమవారికే కట్టబెట్టారు. ఈ క్రమంలో నిరుద్యోగులు, యువత సమస్యలపై తెలంగాణను పాలిస్తున్న కెసిఆర్‌ను తమ సమస్యలపై ఎక్కడిక్కడ నిలదీయాల్సి ఉంది. ఇదే మంచి సమయం. ఎన్నికల్లో ఈ సమస్యలపై యువత, జర్నలిస్టులు నిలదీయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఉద్యమం యువతకు కల్పించిన ఆశలు అన్నీ ఇన్నీ కావు. రాష్ట్ర స్వప్నం సాకారం అయ్యాక 2014 నుంచి నిరుద్యోగులు ఆశల పల్లకీలో ఊగారు. తమ భవిష్యత్ ఇక మారినట్లేనని కలలుగన్నారు. కానీ తొమ్మిదిన్నరేళ్ళ కేసీఆర్ పాలనలో వారి కలలు కల్లలు అయ్యాయి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, అది సృష్టించిన నష్టం విద్యార్థి, నిరుద్యోగ ఉద్యమకారుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. ఉద్యమం లోకి ఉరికిన వేలాదిమందిలో 1200 మందికి పైగా విద్యార్థి ఉద్యమకారులు బలయ్యారు. ఇప్పటికీ ఆ అమరవీరుల ఆశయాలు నెరవేరలేదు. ఇది నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడిన తెలంగాణ కాదనీ, రాజకీయ నాయకుల పదవుల, భూకబ్జాల, ఆస్తుల సంపాదనే లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ అన్న వాస్తవాన్ని నిరుద్యోగులకు ఇప్పటికే అర్థం అయ్యింది. జర్నలిస్టులు కూడా ఇదే గ్రహించారు. ఎందుకంటే ప్రగతిభవన్, సచివాలయానికి కూడా పర్మిషన్ లేని దుస్థితిలో జర్నలిస్టులు ఉన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకులు, మేధావులు, జర్నలిస్టులు, మీడియా అందరూ కలిసి ప్రత్యేక తెలంగాణ సాధించుకోవడానికి పోరాడారు. తెలంగాణ వచ్చిన తరవాత లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పి తప్పించుకుంటున్నారు. బాకా పత్రికలు కూడా ఇదే చెబుతున్నాయి. అయితే ఎక్కడెక్కడ ఎన్ని ఉద్యోగాలు భర్తీ అయ్యాయో చెప్పాల్సిన బాధ్యత

నుంచి ప్రభుత్వం తప్పించుకుంటోంది. ఇలాంటి మోసపూరిత వార్తలతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న కెసిఆర్ కుటుంబాన్ని నిలదీయకుంటే మరో ఐదేళ్ల పాటు మోసానికి గురికాక తప్పదు. గ్రూప్ పరీక్షలు రాసి మోసపోయిన వారంతా నిలదీయాలి. డిఎస్సీల కోసం ఎదురు చూస్తున్న వారంతా ప్రచారాని కి వచ్చే మంత్రులను నిలదీయాలి. ఇకపోతే సమస్యలను ప్రస్తావించిన ఎందరో జర్నలిస్టులు నిర్బంధాలకు గురయ్యారు. ఇలాంటివన్నీ ఎన్నికల్లో ప్రచారాంశాలు కావాలి. ఇంటికో ఉద్యోగం ఇస్తామని, ఒక్క దెబ్బకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, తెలంగాణలో పనిచేస్తున్న 80 వేల ఆంధ్ర ఉద్యోగులను తొలగిస్తామని మాయ మాటలు చెప్పి మాటతప్పారు. దీంతో సంవత్సరాల తరబడి లక్షలాది రూపాయలు అప్పు చేసి చదువుతున్న, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న 40 లక్షల మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చలినట్ట య్యింది. తెలంగాణలో మొత్తం ఎన్ని ఖాళీ ఉద్యోగాలు ఉన్నాయో లెక్కతేల్చడానికి బిస్వాల్ కమిటీ వేశారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం 1,90,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్టు తేలాయి. ఈ లెక్క వెల్లడి అయి సంవత్సరాలు కావస్తున్నది. ఈ పదేళ్ల కాలంలో ఎంతమంది రిటైర్ అయ్యారూ, ఎన్ని ఖాళీలు ఉన్నాయో అన్నది ఇప్పటికీ సరిగ్గా తెలియదు. అయినా తొమ్మిదేళ్ళ తర్వాత కూడా అదే రెండు లక్షల ఉద్యోగాల గురించి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేపదే చెబుతూ నిరుద్యోగులను మోసం చేస్తున్నది. ఏటేటా పెరగాల్సిన ఖాళీలు ఇక్కడ ప్రభుత్వం చెప్తున్న లెక్కల ప్రకారం మాత్రం తగ్గుతున్నాయి! ఇచ్చిన నోటిఫికేషన్లో కూడా భయంకరమైన అవకతవకలతో, పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల్లో గందరగోళం నెలకొన్నది. వీటిపై సమాధానం చెప్పకుండా కెసిఆర్, ఆయన కుటుంబ బృందం అంతా ఎదురుదాడితో ప్రచారంలో ప్రజలను మరోమారు గందరగోళంలో పడేస్తోంది. గోబెల్స్‌ను మించి అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ సమాజం ఇలాంటి అన్యాయాలను నిలదీయడం ద్వారా తెలంగాణను కాపాడుకోవాల్సి ఉంది.


# విద్యా హక్కు పరి రక్షణ అందరి బాధ్యత

## నవంబర్ 11... జాతీయ విద్యా దినోత్సవం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పనిచేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్యా హక్కు పరి రక్షణ గురించి ఆలోచించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వా మిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణా చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రప్రతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియ గానే




తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడమూ ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగంమందిబీ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55% షెడ్యూల్డ్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్యాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్థ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు.ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి.

తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం.ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి.

ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి.

# ఆసక్తికరంగా సిరిసిల అసెంబ్లీ

## నేను లోకల్ అంటూ కెకె ప్రచారహోరు

## అభివృద్ధి పేరుతో కెటిఆర్ దూకుడు

## కీలకం కానున్న పద్మశాలీల ఓట్లు

**రాజన్నసిరిసిల్ల,నవంబర్10 :** కెసిఆర్ తరవాత సిఎంగా ప్రచారం జరిగిన సిరిసిల్ల నియోజకవర్గం ఇప్పుడు హీట్‌సీట్‌గా మారింది. గతంలో కెటిఆర్ సునాయాసంగా గెలిచిన ఈ సీటు ఇప్పుడు అంత ఈజీ కాదన్న రీతిలో పోటీ సాగుతోంది. ఇక్కడ తనకు ఎదురే లేదన్న రీతిలో సాగిన కెటిఆర్‌కు కాంగ్రెస్, బిజెపిల నుంచి సవాళ్లు వస్తున్నాయి. దీంతోపాటు ప్రరచారంలో ఈ అభ్యర్థులు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి మరో అడుగు ముందుకేసి తాను లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నారు. నిజానికి కెటిఆర్, రాణి రుద్రమదేవి ఇద్దరూ నాన్ లోకల్ కావడంతో ఆయన ఈ ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ నుంచి కేకే మహేందర్ రెడ్డి, బీజేపీ నుంచి రాణిరుద్రమరెడ్డి బరిలో నిలిచారు. వీరితోపాటు పద్మశాలి వర్గానికి చెందిన మరో ఇద్దరు ఇండిపెండెంట్లు రంగంలో ఉన్నారు. ఎవరికివారు హోరాహోరీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేటీఆర్ తరఫున ఆయన అనుచరులు, పార్టీ లీడర్లు ప్రచారం చేస్తున్నారు. కెటిఆర్ కూడా అడపాదడపా సమావేశాలు పెటట్‌ఇ ప్రచారం చేస్తున్నారు. ప్రచార సరళిని చూసిన వారు ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యే కేటీఆర్కు÷- ఈ ఎన్నికలు అంత ఈజీ కాదని అంచనా వేస్తున్నారు. ఆయనకు బీజేపీ, కాంగ్రెస్ తోపాటు ఇండిపెండెంట్ల నుంచి గట్టి పోటీ ఉంది. సిరిసిల్లలో అతిపెద్ద సామాజిక వర్గమైన పద్మశాలీల నుంచి ఇద్దరు ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు. నాలుగుసార్లు కేటీఆర్ అలవోకగా గెలవడానికి పద్మశాలీలే కారణం. ఈసారి వారిలో నుంచే ఇద్దరు పోటీ చేస్తుండడం ఆసక్తి రేపుతోంది. 'మన ఓట్లు మనకే' అనే నినాదంతో వారిద్దరూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో పద్మశాలీల ఓట్లు భారీగా చీలుతాయనే చర్చ నడుస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి కేటీఆర్ కు పద్మశాలీల నుంచి ఓట్లు తగ్గుతాయని చెప్పుకుంటున్నారు. పద్మశాలీలు ఈసారి సిరిసిల్లలో గెలుపోటములను నిర్ణయించనున్నారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను** mantalukathalu@gmail.com **కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# టపాసులతో శిక్ష



జమీందారు రాజనాల భార్య అనారోగ్యతో మరణించింది.ఆ సమయాన వారికి సంవత్సరం వయసుగల కొడుకు వున్నాడు. కొడుకు పెంపకం కోసం పూతనను వివాహం చేసుకొన్నాడు రాజనాల. పూతనకు కొడుకు పుట్టాడు.పెద్ద కొడుకుకు పది సంవత్సరాల వయసు. చిన్న కొడుకుకు ఎనిమిది సంవత్సరాల వయసు వచ్చింది. రాజనాల తమ పిల్లలను పెద్దోడు,చిన్నోడు అంటూ ప్రేమతో పిలిచేవాడు. క్రమ క్రమంగా భవనంలోని పనివారందరూ వారందరూ పెద్దజమీందారు, చిన్న జమీందారు అంటూ పిలవసాగారు .తనకొడుకును చిన్న జమీందారు అని పిలవడం పూతన సహించలేకపోయింది.తన కొడుకే జమీందారుగా ఉండాలంటే సవతి కొడుకును ఎవరికీ అనుమానం లేకుండా చంపాలని నిర్ణయించుకొంది. పూతన లోని రాక్షస బుద్ధిని ఎవరికీ కనిపించకుండా సవతి కొడుకుపై ప్రేమ చూపిస్తున్నట్లు నడచుకొనసాగింది. అమాయకుడైన సవతికొడుకుతో కావాలని చిన్న జమీందారు గొడవ పెట్టుకున్నా చూసి చూడనట్లు ఉంటూ లోలోన మురిసి పోయేది. చాలా సమయాల్లో పెద్ద జమీందారును మోసంతో ఏడిపించిన సంగతి తల్లికి చెబితే కొడుకును గొప్పగా మెచ్చుకొనేది.దీపావళి పండుగ వచ్చింది ,అందరికీ ఒక రోజు పండగ అయితే జమీందారు కుటుంబానికి పదిరోజుల పండుగగా జరుపుకునేవారు. పూతన కారులో పట్టణానికి వెళ్లి చాలా టపాకాయలు కొనుక్కొని వచ్చింది. ఇద్దరికీ రెండు గదులలో టపాకాయలు ఉంచింది.పెద్ద జమీందారు ,చిన్న జమీందారులను పిలిపించి "టపాకాయల కోసం మీరిద్దరూ గొడవపడకుండా పెద్ద వాడికి ఆ గదిలో, చిన్నవాడికి ఈ గదిలో వుంచాను .పది రోజులు మీ మీ టపాకాయలు కాల్చుకోండి" అంది పూతన దీపావళికి ముందు రోజు చిన్న జమీందారు ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే పట్టణంలోని పెద్దఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు.ప్రాణగండం నుండి బయటపడ్డాడు. టపాకాయల పొగ వలన ఆరోగ్యం దెబ్బతినిందని డాక్టరు చెప్పారు."కాలుష్య రహితమైన హరిత టపాకాయలు వాడిన నీకు ప్రాణాపాయం జరిగిందా 'అని మనసులో అనుకొంటూ బాధపడసాగింది పూతన." అమ్మా నాకు జబ్బు వచ్చినట్లు అన్నయ్యకు ఎందుకు రాలేదు." అడిగాడు చిన్న జమీందారు."అదేరా నాకు అర్థం కావడం లేదు ""ఎక్కువ టపాకాయలు కాలిస్తే ఇలాంటి జబ్బు వస్తుందా "అడిగాడు."అలాంటి అనుమానం ఎందుకు వచ్చింది."అన్నయ్యకన్నా నేను ఎక్కువగా టపాకాయలు కాల్చానుగా " అన్నాడు చిన్న జమీందారు."మీ అన్నయ్యకన్నా నీకు తక్కువ టపాకాయలు ఇచ్చాను " అంది పూతన

"ఆ సంగతి నాకు తెలుసమ్మా. నా గదిలోని టపాకాయలు ఎన్ని వున్నాయో చూసాక అన్నయ్య గదిలో ఎన్ని వున్నాయో చూస్తే నాకన్నా ఎక్కువ వున్నాయని గమనించాను. అమాయకుడైన అన్నయ్యతో మనమిద్దరం టపాకాయలు మార్చుకొందామా అనడిగితే సరే నంటూ అంగీకరించాడు. ఆరోజే నాగదిలోనిది అన్నయ గదిలోనికి, అన్నయ్య గదిలోనిది నా గదిలోనికి నౌకరు తో చెప్పి మార్పించాను.ఈ సంగతి టపాకాయలన్నీ కాల్చాక నీకు చెప్పి నిన్ను సంతోషపెడదామనుకొన్నాను." అన్నాడు చిన్న జమీందారు.' పెద్ద జమీందారుని అనారోగ్యవంతుడిగా చేయాలనుకుని ఎక్కువ కాలుష్యం ,కెమికల్స్ కలిగివున్న విదేశీ టపాకాయలు ఎక్కువగా వాడికి కొన్నాను, కన్న కొడుకుకు తక్కువ కెమికల్స్ తో మన దేశంలో తయారుచేసే కాలుష్య రహిత హరిత టపాసులు తీసిచ్చాను. సవతి కొడుకుకు ద్రోహం చేయబోయి చివరకు నా కొడుకుకే ద్రోహం చేసినట్లయింది.ఇక మీదట ఇద్దరి కొడుకులను సమానంగా చూసుకొంటాను అని మనసులో అనుకొంటూ ఏడవసాగింది పూతన.

**ఓట్ర ప్రకాష్ రావు, తిరుత్తణి**
**09787446026**

# మేడి పండు మేడి గడ్డ



"మేడి పండు చూడు మేలి మై ఉండును పొట్ట విప్పి చూడు పురుగులుండు" అన్నది మేడి గడ్డ బ్యారేజి వంతెన కుంగి పోతున్న విషయానికి కరెక్ట్ గా సరి పోతుంది.. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడి గడ్డ బ్యారేజి పిల్లర్లు కుంగి పోతూ కూ లి పోయే పరిస్థితికి రావడం అందరికీ ఆందోళన కలిగిస్తుంది. ఇప్పుడు సరిదిద్దుకునే చర్యలు చేపట్టడం .చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందముగా ఉంది నేటి తెలంగాణ ప్రభుత్వ వైఖరి .ప్రజా ప్రతినిధులు సందర్శించడానికి పోలీస్ లు అడ్డుకోవడం ప్రభుత్వ వైఖరిని ప్రతి పక్షాలు దుయ్యబట్టినారు . కేంద్ర జల సంఘం సభ్యులు పర్యటించి పరిశీలించి పిల్లర్లు కుంగి పోతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ అధికారి ఇచ్చిన పిటిషన్ మేరకు పోలీస్ లు మహదేవ్ పోలీస్ స్టేషన్ లో 174/2023 యు. ఎస్ ఐ.పి సి సి 427 సెక్షన్ 3 పిడిపిఆక్ట్ కింద కేసు నమోదు చేశారు. వంతెన కుంగి పోతున్న కారణ ముగా వాహనాల రాక పోకలను నిలిపి పోలీస్ నిఘా పెట్టినారు. ప్రమాద పరిస్థితికి చేరుకోవడంతో పోలీసులు అప్రమత్త మయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి అక్రమాల పై సి బి సి ఐ డి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు .సోషల్ పార్టీ ఆఫ్ ఇండియా కార్య కర్తలు అమర వీరుల స్తూపం గన్ పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. మేడి గడ్డ బ్యారేజ్ కుంగి పోతుండ డముతో లక్షల కోట్ల అవినీతి బట్టబయలు అయిందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర బి జె పి అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా కాళేశ్వరం పై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలని కె సి ఆర్ తప్పును తెలుసుకొని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు .లక్షల కోట్ల ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ లోప భూ యిష్టముగా ఉందని గొప్పలు కోసం పోయి అతి తక్కువ సమయములో బ్యారేజి నిర్మించినందునే పిల్లర్లు కుంగి పోతున్నాయని మంథని ఎం ఎల్ ఏ శ్రీధర్ బాబు మీడియా సమావేశములో చెప్పడం గమనించదగిన విషయం . ముఖ్యమంత్రి కె సి ఆర్ దీనికి బాధ్యత వహించాలని నొక్కి వక్కాణించారు స్థానిక ఎం ఎల్ ఏ ఇతర ప్రజా ప్రతినిధులను మేడి గడ్డ బ్యారేజిని చూడ కుండా పోలీస్ లు అడ్డుకోవడం సరైంది కాదని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని తీరును తప్పు పట్టారు. మేడి గడ్డ బ్యారేజి సమస్య లో కుట్ర లేదని పిల్లర్ల కింద ఇసుక కొట్టుక పోవడం వలన కుంగి పోతుందని మళ్లీ కడితే సరిపోతుందని ఇంజనీర్ ఇన్ చీఫ్ అనడడం ఆయన అసమర్థతకు నిదర్శనం.నది అడుగున రాయి ఎంత లోతు ఉందో చూసి అక్కడి నుండి బ్యారేజి పునాదులు కట్టాలి. అలా కాకుండా ఇసుక పైనే శ్లాబ్ నిర్మించి పిల్లర్లు ఎందుకు కట్టారు. వరద వచ్చినప్పుడు కింద ఉన్న ఇసుక కొట్టుకొని పోతుందని కాంక్రీట్ గోడ నీటి వేగాన్ని ఆపలేదన్న విషయము సాంకేతిక పరిజ్ఞానం తెలంగాణ ఇంజినీర్లకు లేదా ? ఒక చోట ఇసుక కొట్టుకొని పోతే మరో చోట కూడా ఇసుక కొట్టుకొని పోవడం ఖాయం. అంటే అక్కడ ఉన్న పిల్లర్లు కుంగడానికి సిద్ధంగా ఉన్నాయని అర్థం..మొత్తం ఫిల్లర్లకు క్రాక్ లు వచ్చాయని చెబుతున్నారు.నిర్మాణం లో డిజైన్ మరియు నాణ్యత లోపం కూడా ఉన్నదని తెలుస్తుంది. మేడి గడ్డ బ్యారేజ్ యుద్ధ ప్రాతిపదికన 25000 ఘనపు మీటర్ల కాంక్రీట్ వేసి మూడు రోజులలో పూర్తి చేయవలసిన అవసరం ఏముంది. గొప్పలకు పోయి ప్రపంచ రికార్డులు బద్దలు కొట్టడానికేనా ! లేక తెలంగాణ ఇంజినీర్ల ప్రతిష్ట ను దిగజార్చడానికా ! మేడి గడ్డ బ్యారేజి చాలా ప్రమాదకర స్థాయి కి చేరుకోవడంతో పోలీస్ రాక పోకలు బంద్ చేయించారు . హై అలెర్ట్ ప్రకటించి సరిదిద్దు చర్యలు చేపట్టారు .ప్రజలలో భయాందోళనలు సృష్టించుతుంది.ఎప్పుడు ఏ క్షణాన వంతెన కూలిపోతుంది తెలియని పరిస్థితి ఉంది. ఒక దిక్కు ఎలెక్షన్ ల హడావుడి హామీలు మరో దిక్కు తెలంగాణ బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఛాలెంజ్ విసిరిన కుంగి పోతున్న వంతెన పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నందున నాణ్యత లోపం వలన వంతెన కుంగి పోయి కూలడానికి సిద్దముగా ఉందని దీని పై సమగ్ర దర్యాప్తు చేయించాలని ప్రతి పక్షాలు డిమాండ్ చేస్తున్నారు దశ దిశల తెలంగాణ వికాస హేల ఎక్కడుంది? ధరణి సమస్యలు ఒక దిక్కు ఆకలి కేకలు మరో దిక్కుప్రభుత్వ సంక్షేమ పథకాల లో దళారుల పాత్ర ఇంకొక దిక్కు అప్పుల ఊబిలో మునిగి పోతున్న బంగారు తెలంగాణ నావ కాపాడే దెప్పుడో !ఎలక్షన్ ల వేళ తెలంగాణ ప్రభుత్వ పోకడ గమనించి ప్రజలు కళ్ళు తెరచి ఓటుఆయుధంతో తెలంగాణ ను కాపాడు కునే బాధ్యత రాష్ట్ర ప్రజల పై ఉంది ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయకుండా గొప్పలకు పోయి అప్పులు చేయకుండా .ప్రజల సొమ్మును ఆచి తూచి ఖర్చు పెట్టే ప్రభుత్వాలు రావాలని అందరు క్షేమంగా ఉండేలా సుపరిపాలన ముస్ముందు వస్తుందని ఆశిద్దాం.

prajamantalau daily pages 11-11)f_times of varha main (13-2).qxd 11/11/2023 5:32 AM Page 4



# ముదిరాజుల ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ

## పిట్టల రవీందర్ ముదిరాజ్



**హైదరాబాద్ నవంబర్ 09 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులలో అత్యధిక జనాభా సంఖ్యను కలిగి ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గ ప్రజలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అణచివేయడంలో గడచిన 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా ప్రయత్నాలు చేస్తున్నదని "తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్" చైర్మన్ మరియు "ముదిరాజ్ అధ్యయన వేదిక" వ్యవస్థాపకులు పిట్టల రవీందర్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు అసెంబ్లీ నియోజక వర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజును అధికారికంగానూ బహిరంగంగాను ఎంతో ఆర్భాటంగా ప్రకటించి, చివరి నిమిషంలో వేరే వారికి అదే టికెట్ను కేటాయించడం ముదిరాజ్ జాతిని అవమానించడమేనని ఆయన దుయ్యబట్టారు. ముదిరాజ్ జాతిని వంచనకు గురి చేయడము, అవమానించడం, అణచివేయడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే భాగంగా కొనసాగుతున్నదని, గడచిన 55 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఇదే పరంపరను కొనసాగిస్తున్నదని, పటాన్ చెరువులో నీలం మధు ముదిరాజ్ కు టికెట్ ను కేటాయించే విషయంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆడిన డ్రామాలు కూడా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ముదిరాజుల పట్ల అనుసరిస్తున్న అణచివేత విధానాలలో భాగంగానే చూడాలని పిట్టల రవీందర్ ముదిరాజ్ అన్నారు. 1970లో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి హయాంలో వెలువరించిన అనంతరామన్ కమిషన్ నివేదికలో బీసీలను ఏ బి సి డీలుగా వర్గీకరించే క్రమంలో ముదిరాజులను బిసి ఏలో చేర్చడానికి బదులుగా బీసీ డీ లోకి మార్చి ముదిరాజులకు రిజర్వేషన్ల పరంగా తీరని అన్యాయానికి ఒడిగట్టారని, దురుద్దేశపూర్వకంగా ముదిరాజులను అన్ని అన్ని రకాలుగా అణచివేయడంలో భాగంగా బిసిడి లో చేర్చడం వల్ల గడచిన ఐదు దశాబ్దాలుగా ముదిరాజులు తరతరాల అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. రిజర్వేషన్ల పరంగా ముదిరాజులకు జరిగిన అన్యాయాన్ని సవరిస్తున్నామని ఎంతో ఆర్భాటంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో జీవో నెంబర్ 15 పేరిట 2009లో వెలువరించిన ప్రభుత్వ ఉత్తర్వులు అమలుకు నోచుకోకుండానే బుట్ట దాఖలు అయ్యాయని పిట్టల రవీందర్ ముదిరాజ్ ఆరోపించారు. 2009లో జరిగిన ఎన్నికలలో ముదిరాజ్ సామాజిక వర్గం ఓట్లను దండుకొనే కుట్రలో భాగంగానే వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని అప్పటి కాంగ్రెస్ పార్టీ ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏ గ్రూపులోకి మారుస్తున్నట్లు జీవో 15 ద్వారా దొంగ నాటకాలు ఆడి ముదిరాజ్ జాతిని వంచిందని ఆయన గుర్తుకు చేశారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 15పై కొంతమంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంలోనూ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన సదరు జీవోను హైకోర్టు రద్దు చేయడంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముదిరాజుల పట్ల అనుసరించిన నిర్లక్ష్యానికి, అణచివేత విధానాలకు నిదర్శనం గానే చూడవలసి ఉన్నదని పిట్టల రవీందర్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. 2009లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏ గ్రూపులోకి మారుస్తూ తెచ్చిన జీవో ను ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు కొట్టి వేస్తున్న సమయంలోను హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ ముదిరాజులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సందర్భంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాయని, ఈ కారణంగానే ముదిరాజులకు రాజ్యాంగబద్ధంగా దక్కవలసిన రిజర్వేషన్ సౌకర్యాలు అందుబాటులోకి రాకుండా పోయాయని, ఇందుకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని పిట్టల రవీందర్ దుయ్యబట్టారు. సుమారు 12 సంవత్సరాల పాటు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న ముదిరాజుల న్యాయబద్ధమైన రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలని కృత నిశ్చయంతో కె సి ఆర్ గారి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సుప్రీం కోర్టు నుండి తెలంగాణ బిసి కమిషన్ అంతిమ పరిష్కారం సూచించే విధంగా చర్యలు తీసుకున్నదని ఆయన గుర్తుకు చేశారు. . మొట్టమొదటిసారి ఒక ముదిరాజ్ బిడ్డకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్గా పదవీ బాధ్యతలు అప్పగించిన విషయాన్ని కూడా గుర్తించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికలలో ముదిరాజులకు ఆత్మబంధువుగా నిలుస్తున్న కెసిఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం మూడవసారి రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టేందుకు ముదిరాజ్ సామాజిక వర్గ ఓటర్లందరూ మద్దతు పలికి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని పిట్టల రవీందర్ ముదిరాజ్ కోరారు.

## ఎన్నికల ఫిర్యాదులు సెల్ఫోన్ ద్వారా తెలపండి

### సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర



**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సెల్ ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి శాసన సభ నియోజకవర్గం లోని ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదు చేయదలచినట్లయితే తన సెల్ నెంబర్ 77801 39582 కు తెలియజేయ వచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల పోలీస్ పరిశీలకులు వివేకానంద్ సింగ్ కు స్వాగతం తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్..







**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జగిత్యాల జిల్లా కు పోలీస్ పరశీలకులుగా వచ్చిన మేఘాలయ ఐపీఎస్ కేడర్ కు చెందిన వివేకానంద్ సింగ్ కి పోలీసు గెస్ట్ హౌజ్ నందు స్వాగతం తెలిపి పుష్పగుచ్ఛం అందించిన జిల్లా ఎస్పీ, జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాటు, బార్డర్ చెక్ పోస్ట్ లలో వాహనాల తనిఖీలు, అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, విలువైన వస్తువులు, మద్యం మొదలగు వాటి స్వాధీనం, సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణకు ప్రజలు నేరుగా ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను మొబైల్ నెంబర్ 6302068249 కు ఫోన్ చేయవచ్చని జిల్లా ఎన్నికల పోలీస్ పరిశీలకులు వివేకానంద్ సింగ్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఎన్నికల సాధారణ పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర, రాజీవ్ రంజన్ మీనా లకు స్వాగతం తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.



జగిత్యాల పట్టణ పూరానిపేట్, జామా మజీద్ దగ్గర ముస్లిం మైనార్టీ నాయకులను కలిసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను, బిఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్

## ఓటు హక్కుపై అవగాహన సదస్సు



**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు, ఒబీలకు, మహిళా సంఘ సభ్యులకు ఓటు హక్కు, దీపావళిలో పండుగ రోజున మట్టి దీపాలను ఉపయోగించాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి, డిఎంసీ శ్రీవాణి, ఏడిఎంసి మల్లీశ్వరి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఓటు హక్కు తమ హక్కు అని, ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. రానున్న దీపావళి పండుగకు హంగులు ఆర్భాటాలతో కాకుండా మట్టితో తయారు చేసిన దీపాలను ఉపయోగించాలని, మనం రోజువారీగా వంట కూడా అందులోని చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్లు భావర్ సింగ్, మధుసూదన్, ఈఈ శ్రీకాంత్, సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, దేవేంద్ర, సరళలతో పాటు ఆర్పీలు, ఒబిలు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం..

### నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే సతీమణి



**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గ సారంగాపూర్ మండల లచక్కపేట గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ కు మద్దతుగా ఇంటింటా ప్రభుత్వఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్యే సతీమణి రాధిక. వారి వెంట ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, సర్పంచ్ రమణారావు, పాక్స్ డైరెక్టర్ దామోదర్ రావు,ఉప సర్పంచ్ శ్రీధర్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆకుల తిరుపతి, ఉప అధ్యక్షుడు శ్రీను, మాజీ ఎంపీటీ సీ రవీందర్ రావు,సీనియర్ నాయకులు తోట మల్లయ్య, చిట్ల రమణ, అనంతుల గంగారెడ్డి, రాజనర్సు, శ్రీను, శ్రావణ్, పరమేశ్వర్, మైనార్టీ నాయకులు ఎండీ. అక్తర్, పకృద్దిన్, ఫైయాజ్, మరియు నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిని గెలిపించండి

# హుజురాబాద్‌ని సిద్దిపేట లాగా చేస్తా

### మంత్రి హరీష్ రావు



**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజామంటలు):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంటలో మంత్రి హరీష్ రావు రోడ్ షో లో పాల్గొని ఈ విధంగా మాట్లాడాడు హుజూరాబాద్ నియోజక వర్గం లో ప్రజలు ఈ సారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తంటున్నారు. అన్ని సర్వే రిపోర్టు లలో ఈ సారి పాడి కౌశిక్ రెడ్డి గెలుపు ఖాయం అని చెప్తున్నాయి. హుజూరాబాద్ లో జి హుజూర్ రాజకీయాలు నడువయి. ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఇక్కడి ఎమ్మెల్యే చాలా అబద్ధాలు ఆడాడు. రాష్ట్రములో మూడు సీట్లు కూడా బిజెపి కి రావు. తెలంగాణలో మూడో సారి ముఖ్యమంత్రి అవడం ఖాయం. హుజూరాబాద్ నియోజక వర్గం లో బి అర్ ఎస్ వచ్చిన్నంక అభివృద్ధి జరిగింది.ఢిల్లీ నుండి వచ్చిన పెద్ద లీడర్లకు మన భాష రాదు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయరు. ఉప ఎన్నికల్లో గెలిచాక ఈటల రాజేందర్ నియోజక వర్గ ప్రజలను పట్టించుకోలేదు. హుజూరాబాద్ లో ఎం చేయని నాయకుడు గజ్వేల్ ను ఉద్దరిస్త అంటున్నాడు. రెండు చోట్ల నిలబడ్డా ఈటల రెంటికీ చెడ్డ రేవడి అవుతాడు. ఏడు మార్లు ఈటల రాజేందర్ కు అవకాశం ఇచ్చారు కదా ఒక్క సారి కౌశిక్ రెడ్డి కి అవకాశం ఇవ్వండి. కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే హుజూరాబాద్ నియోజక వర్గాన్ని సిద్దిపేట లాగా అభివృద్ధి చేస్తా. తెలంగాణ కు ఒక్క రూపాయి ఇవ్వ అన్న ముఖ్యమంత్రి ఇప్పుడు బిజెపి కి ఈటల రాజేందర్ కు సలహాదారుడు. తెలంగాణ వస్తే అన్నం తినలేదు అన్న పవన్ కళ్యాణ్ తో పొత్తు కలిసిర్రు. బిజెపి కి ఓటు వేస్తే గ్యాస్ ధర రెండు వేలు అవుతంది. బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే అసైన్డ్ భూములను పట్టా భూములుగా మారుస్తాం. కాంగ్రెస్ పార్టీ లో టికెట్లకే దిక్కు లేదు ఆరు గ్యారంటీలకు దిక్కు ఎక్కడిది. హుజూరాబాద్ నియోజక వర్గం లో సర్వే రిపోర్టు లలో బిజెపి మూడో స్థానంలో ఉంది. కౌశిక్ రెడ్డి క్రికెట్ లోనే కాదు ప్రజా జీవితం లో కూడా అల్ రౌండరే. రైతు రుణమాఫీ ఆపాలని కాంగ్రెస్ వాళ్లు ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసిర్రు. బిఆర్ఎస్ ను ఆశీర్వదిస్తే ఒక్క రూపాయి లేకుండా రైతు రుణమాఫీ చేస్తాం.

# అమ్మాయిల ఆత్మ రక్షణకు కరాటేనే రక్షణ

### హై స్కూల్ హెచ్ఎం రాజేందర్



**ఇబ్రహీంపట్నం నవంబర్ 10 (ప్రజామంటలు):** అమ్మాయిల ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని హై స్కూల్ హెచ్ఎం రాజేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లలో ప్రభుత్వం విద్యార్థులకు కరాటే శిక్షణను అందించాలని ఉద్దేశంతో మూడు నెలల కరాటే శిక్షణ తరగతులను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టింది. ఈ మేరకు కరాటే శిక్షణ తరగతులు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ హై స్కూల్ హెచ్ఎం రాజేందర్ కరాటే శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. మూడు నెలల పాటు అందించే కరాటే శిక్షణను కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారని హెచ్ ఎం రాజేందర్ తెలిపారు. అనంతరం హెచ్ఎం రాజన్న మాట్లాడుతూ విద్యార్థులకు కరాటే ఆత్మ రక్షణకే కాకుండా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ బాలరాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తలసాని గెలవాలని ముస్లిం నేతల ప్రార్థనలు.




**సనత్ నగర్ నవంబర్ 10 (ప్రజామంటలు):** సనత్ నగర్ బీ.ఆర్.ఎస్ అభ్యర్థి , రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ రాబోవు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని కాంక్షిస్తూ శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ లోని మస్జిద్ కుబా లో ముస్లింలు సామూహికంగా ప్రార్థనలు చేశారు. డివిజన్ మైనార్టీ నాయకుడు మహ్మద్ అబ్బాస్ బీ.ఆర్.ఎస్. మేనిఫెస్టో కు సంబందించిన కరపత్రాలను అందచేశారు. రాష్ట్రంలోని ఇమామ్ ముజెన్స్ లకు బీ.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చాక ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నారని తెలిపారు. అలాగే ప్రతి ఏడాది రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం లందరికీ రంజాన్ కానుకలు ఇవ్వడం దేశంలో మరెక్కడా లేదన్నారు. ఈ సారి మూడోసారి గెలిచిన తర్వాత గ్యాస్ సిలండర్ రూ 400 కు తగ్గించడం, ఫించన్ ను రూ 2వేల నుంచి రూ 3వేలకు పెంచాలని సీఎం కేసీఆర్ హామి ఇవ్వడం గొప్ప నిర్ణయాలన్నారు. పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీ.ఆర్.ఎస్ సర్కార్ కు ముస్లిం లంతా సామూహికంగా ఓటు వేసి, తలసాని శ్రీనివాస యాదవ్ ను బంపర్ మెజార్టీతో గెలిపించడానికి నిర్ణయించామని డివిజన్ ముస్లిం మైనార్టీ నాయకుడు మహ్మద్ అబ్బాస్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ అబ్బాస్, రజాక్, పయ్యూమ్, ముక్రాం ఖాద్రీ, సల్మాన్, జుబేర్, షేక్ సాదిక్, మహ్మద్ హాజార్, లంకరాజు, బట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అబ్జర్వర్, అమిత్ కుమార్ ఐపీఎస్‌ను కలిసిన ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజామంటలు):** రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకు చేరు కున్న ఎన్నికల పోలీస్ పరిశీలకులు, ఉత్తర్ ప్రదేశ్ క్యాడర్ కు చెందిన అమిత్ కుమార్ ఐపీఎస్ ను మంజూర్ నగర్ లోని ప్రభుత్వ అతిథి గృహంలో భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితులు, ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర, ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్పోస్టులు, సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక ఫోకస్ తో పాటు, భద్రతా పరంగా తీసుకుంటున్న వివిధ అంశాలను చర్చించారు.

## తల్లి జ్ఞాపకార్థం ఆలయమునకు విరాళం అందజేసిన

### అమెరికాలో స్థిరపడిన గుజరాత్ కుటుంబం



**కొడిమ్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పున: నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంనకు అమెరికాలో స్థిరపడిన గుజరాత్ కుటుంబం భూపేంద్ర బాయ్ ప్రమోద్ పటేల్-దీపాలి పటేల్ వీరి సంతానం కొడుకు కూతురు శివ పటేల్, స్వర పటేల్, తండ్రి భూపేంద్ర బాయ్ పటేల్ ల కుటుంబం ప్రమోద్ పటేల్ తల్లి కీర్తిశేషులు జోస్టనబెన్ పటేల్ జ్ఞాపకార్థం ఆలయమునకు శాశ్వత చందాదారులుగా 25,116 రూపాయలు అందజేశారు. ఇట్టి విరాళం ఆలయ కమిటీ సభ్యుడు కొండ లక్ష్మణ్ కుమారుడు కొండ అఖిల్ ద్వారా విరాళం అందజేయడమైనది. ఆర్థికంగా సహకరించిన దాతల కుటుంబమునకు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి మంగళ శాసనములు తెలియజేశారు. దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

prajamantalau daily pages 11-11)f_times of varha main (13-2).qxd 11/11/2023 5:32 AM Page 5



# మంథని గడ్డ గుండాలకు, రౌడీలకు అడ్డాగా మారింది

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజామంటలు)** మంథని గడ్డ గుండాలకు, రౌడీలకు అడ్డాగా మారిందని, ప్రశ్నించే గొంతుకలను తొక్కి వేయటం, అడిగే వారిని అడ్డు తొలిగించుకోవడం ఇక్కడ పరిపాటి అయ్యిందని, అందుకు సజీవ సాక్షమే నిన్నటి సంఘటన అని మంథని నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్తి చల్లా నారాయణ రెడ్డి(సిఎన్ఆర్) అన్నారు. శుక్రవారంనాడు మంథని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి పాదయాత్రగా ర్యాలీ గా వెళ్తున్న క్రమంలో నా మీద హత్యాహత్నం చేయడానికి ప్రయత్నం చేయించారని సంచలన ఆరోపణ చేశారు. నిన్న నా నామినేషన్ ప్రక్రియ లో భాగంగా నన్ను ఆశీర్వదించడానికీ వచ్చిన జనసంద్రోహన్ని చూసి ఓర్వలేక నన్ను హత మార్చడానికి కుట్రలు చేశారని, ఈ విషయాన్ని నేను గతంలోనే మీడియా దృష్టికి తీసుకువచ్చానని కొండగట్టు లోని ఒక రిసార్ట్ లో తన అనుచరులతో సమావేశమైన సదరు నాయకుడు నా గన్ మెన్ లను తొలగింపచేసి అడ్డు తొలిగించు కుందామని పథక రచన చేస్తున్నాడనే మాట నేడు నిజమైందని అన్నారు. నా బలగం చూసి ఓర్వలేక ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరణ చూసి తట్టు కోలేని బీ ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చేస్తున్న కుట్రలని ఆయన ఆరోపించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో గుండాగిరి, హత్యలు, అక్రమాలు, అరాచకాలు చేస్తున్న నాయకులకు మన ఓటు అనే ఆయుధం తో బుద్ధి చెప్పి మంథని నియోజకవర్గం నుండి తరిమికొట్టే రోజులు రానున్నాయని జోస్యం చెప్పారు. అక్రమాలు చేయలేదు, అరాచలు చేయలేదు అనీ చిలుక పలుకులు పలికే నాయకులకు, బహుజన బిడ్డను అనీ చెప్పుకుంటూ వేలాది కోట్ల రూపాయలు సంపాదించిన దొంగ నాయకులకు ఇన్ని వేల కోట్లు ఎక్కడివి అని సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కపట నాటకాలు ఆడుతున్నారని , ప్రాజెక్టు నిర్మాణ సమయం లో నోరు మెడపని అతను ఇప్పుడు రాహుల్ గాంధీని ప్రాజెక్టు వద్దకు తీసుకు వచ్చి కొత్త డ్రామాకు తెర లేపరని, అస్సలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎక్కడ కూడా కమీషన్ తీసుకోలేదు అనీ తను ప్రఘాడంగా నమ్మే దత్తత్రేయ గుడిలో ప్రమాణం చేయగలడా అని సవాల్ విసిరారు. మట్టి బిడ్డ, బహుజన బిడ్డ అనీ చెప్పుకునే మట్టితల్లికి ఎద్దు అడుగు భూమి లేదని ఇయ్యాల ఇన్ని వేలా కోట్ల రూపాయలు ఎక్కడివని కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కమీషన్స్ తీసుకులేదు అనీ దేవుని మీద ప్రమాణం చేస్తాడా అని ఇరువురికి సవాల్ విసిరారు. అమాయకపు మంథని ప్రజలను నట్టేట్ట ముంచుతూ ప్రజలను మభ్యపెడుతూ లక్షలాది వేలాది కోట్ల రూపాయలను కూడా పెట్టుకుని అక్రమంగా ఇయ్యాల జనాలను గేదల్లాగా డబ్బులు ఇచ్చి ఓట్లు కొందామని విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తున్నారని, వీళ్లిద్దరినీ మంథని ప్రజలు రాజకీయంగా బొందపెట్టి మీ ఇంట్లో కొడుకులా మీ వెన్నంటే ఉండే మీ 'నారన్న' కు , వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉదారత చాటుకున్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి..



**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన కీ.శే. పల్లెవేన శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పాడి ఉదయ్ నందన్ రెడ్డి వారి అనుచరులచే వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5,000/- ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పిటిసి దసారపు ప్రభాకర్, వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, అమృత ప్రభాకర్, దాసారపు మధు, సమిండ్ల చిట్టీ, కల్వల సదాశివరెడ్డి, కామెడి శ్రీపతి రెడ్డి, పల్లెవెన రాజ్ కుమార్, గట్టయ్య, తాళ్ల పెల్లి సురేష్, వల్బాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బిఅరెఎస్ సీనియర్ నాయకుని మృతి



**భూపాలపల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** జిల్లాలోని మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ కు చెందిన బిఅరెస్ సీనియర్ నాయకుడు బండం లక్ష్మారెడ్డి గురువారం రాత్రి భూపాలపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మారెడ్డి తన కుమారుని వివాహ నిశ్చయానికి వెళ్లి వస్తుండగా భూపాలపల్లి పల్లి దాటిన తరువాత వారు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై పల్టీలు కొట్టగా లక్ష్మారెడ్డి అక్కడి కక్కడే మృతి చెందాడు. వాహనంలో ఉన్న మిగతా వారు గాయాలతో బయట పడ్డారు. మృతుడు బిఅరెస్ పార్టీలో క్రియాశీల నాయకుడు అతను ప్రస్తుతం రైతు బంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుని హెూదాలో ఉండగా అతని భార్య బొమ్మాపూర్ ఎంపిటిసిగా ప్రతినిత్యం వహిస్తుంది. ప్రమాద వార్త తెలిసిన వెంటనే బిఅరెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిపుట్ట మధు. బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అంకతి శ్రీనివాస్, గ్రామ సేవ సమితి అధ్యక్షులు కంటే విష్ణు, ఒరగంటి రాజేందర్, గోపి ప్రసాద్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో గురువారం జగిత్యాల ఇంద్ర భవన్ లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పాల్గొన్న ఎంపీటీసీ ఆదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మారంపెల్లి గంగాధర్, సీనియర్ నాయకులు వేముల మురళి, శ్రీనివాస్, ఒరగంటి శేఖర్, ఏలేటి జలంధర్ రెడ్డి తదితరులు

# నాకు ఓటు వేసి గెలిపించండి

## ఎన్నికల ప్రచారంలో జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి



**జగిత్యాల నవంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని స్థానిక 14,15,16వ వార్డులలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి. కార్యక్రమంలో రైతు నాయకులు పన్నల తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు విరబత్తిని అనిల్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, కిషన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ముద్దం రాము, మహిళా మోర్చా నాయకురాలు మరియు బిజెపి నాయకులు పురెళ్ళ ప్రశాంత్, రాధా కిషన్, ఎర్రోజు అశోక్, ముద్దం గంగారెడ్డి, జాజర్ల రాజు, దొగ్గిలి విజయ్, మిరిపిత్తుల మధు, సంతోష్, పిల్లి బాలు, ప్రకాష్, మరియు పెద్ద ఎత్తున మహిళలు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల ఆరేపలిలో ఎన్నికల ప్రచారం జోరు



**ఎల్కతుర్తి నవంబర్ 09 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం ఆరేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు ఆధ్వర్యంలో ఆరేపల్లి గ్రామ ప్రజలు మొత్తం ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామని ఏకగ్రీవంగా వాగ్దానం చేశారు. ఎమ్మెల్యే సతీష్ బాబు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఇక ముందు కూడా చేస్తాడని ప్రజలు నమ్మి వాగ్దానం చేశారు. ఎమ్మెల్యే సతీష్ బాబు కూడా తప్పక మీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేశాడు. గ్రామ ప్రజలు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.





జగిత్యాల జిల్లా నర్సింగాపూర్‌లో జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన గ్రామ సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మహేష్, గ్రామ అధ్యక్షులు గడ్డం గంగారెడ్డి. పాల్గొన్న గౌడ సంఘం అధ్యక్షులు పులి మల్లేశం, మాజీ ఎంపీటీసీ రొండి రాజ నర్సయ్య, సీనియర్ నాయకులు జనగాం రాజిరెడ్డి, గడ్డం జలంధర్ రెడ్డి బిఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు



కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి

# వీధి కుక్కల దాడిలో పలువురికి గాయాలు

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**కోరుట్ల నవంబర్ 10 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో వీధి కుక్కలు బీభత్సము సృష్టించాయి. వివరాల్లోకి వెళితే పట్టణం లోని 22వ వార్డ్ రాంనగర్ లో వీధి కుక్కలు ముగ్గురిని అతి ప్రమాదకరంగా గాయాలు చేశాయి. అక్కడ ఉన్న వారు కొట్టడంతో వారిని విడిచి వెళ్లిపోయాయి. ఈ సంఘటనతో కాలనీ వాసులు భయ, భ్రాంతులకు గురయ్యారు. ఈ మధ్య తరుచు జరుగుతున్న కుక్కల దాడుల నుండి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటి కైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వార్డ్ కౌన్సిలర్ మాడవేణి నరేష్ డిమాండ్ చేశారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాన్ని కొనసాగిద్దాం

## కేసిఆర్ బీమా... ప్రతి ఇంటికి ధీమా....

## బోయినపెల్లి వినోద్ కుమార్



**కోరుట్ల/కథలా పూర్ నవంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ కథలాపూర్ మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన పెల్లి వినోద్ కుమార్ మరియు మండల ఇంచార్జ్ పద్మయ్య జిల్లా వికలాంగుల అధ్యక్షులు లంకదాసరి శ్రీను. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్ పెల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా మరియు వేములవాడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చాలిమేడ లక్ష్మీనరసింహారావు యొక్క గెలుపు కోసం కథలాపూర్ మండల కేంద్రంలోని బూత్ కమిటీ అధ్యక్షుల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమం ప్రజలకు నేరుగా అందుతున్న విషయాన్ని ప్రతి ఇంటికి గడపగడపకు తిరుగుతూ బూత్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు అనగా కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా సౌకర్యం తెల్ల రేషన్ కార్డు ఉన్న 93 లక్షల కుటుంబాలకు లభించే విధంగా మరియు అన్నపూర్ణ పథకం ద్వారా రాష్ట్రంలోని తెల్లరేషన్ కున్న ప్రతి కుటుంబ సభ్యులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం,ఆసరా పెన్షన్ మొదటి ఏడాదిలో 3016, దశలవారీగా ఐదు సంవత్సరాలు గడిచే సరికి 5016 చేయబోస్తున్న విషయం , రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు సాయాన్ని మొదటి ఏడద నుంచి 12000 దశలవారీగా 16000 వేలు పెంపు,అగ్రవర్ణాల పేదల సంక్షేమ కార్యక్రమాన్ని అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున అగ్రవర్ణాల ప్రజల కోసం గురుకుల పాఠశాల నిర్మాణం, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయంగా భావిస్తూ కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన పౌరులందరికీ ప్రస్తుతం అందిస్తున్న ఆరోగ్య భీమా పరిమితిని 15 లక్షల కు పెంచిన విషయాన్ని ప్రజలకు వివరించాలని అర్హులైన పేద మహిళలకు జీవన భృతి కోసం హార్హులైన పేద కుటుంబలలో ప్రతి ఇంటిలో ఒకరికి సౌభాగ్య లక్ష్మీ క్రింద 3000 పింఛన్ అందించే పెట్టిన పథకాన్ని,పేదలకు గుదిబండ లాగా మారిన గ్యాస్ సిలిండర్ను ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పేదలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకాన్ని వివరించాలని మహిళా సమైక్యలకు సొంత భవనాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు వివరిస్తూ ప్రతి వ్యక్తి కేసీఆర్ గారిని ముఖ్యమంత్రి చేయడమే పనిగా చేసుకొని పని చేయాలి వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావాలంటే కారు గుర్తు ఒక్క కేసీఆర్ వల్లనే సాధ్యమని అది కేసీఆర్ వల్లే అవుతుందని ప్రతి కార్యకర్త నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాన్ని గడపగడపకు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కార్ గుర్తుకు ఓటు వేయాలి బూత్ అధ్యక్షులకు సూచనలు చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన పెల్లి వినోద్ కుమార్. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చెల్ల పెల్లి అంజయ్య, వర్ధినేని నాగేశ్వర్ రావు, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బొద్దు బాలు, కో ఆప్షన్ సభ్యులు ఎండి. రఫీ, జిల్లా రైతు సమితి సభ్యులు చీటి విద్య సాగర్, మండల రైతు సమితి అధ్యక్షులు కేతిరెడ్డి మహిపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు బూత్ కమిటీ అధ్యక్షులు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

## తప్పుడు నివేదిక సమర్పించిన అభ్యర్థులకు

## సవరణ నిమిత్తం స్క్రూటినింగ్ లోపు పక్కా సమాచారం అందించాలి

## కలెక్టర్ భవేష్ మిశ్రా



**భూపాలపల్లి నవంబర్ 10 (ప్రజామంటలు):** సాధారణ ఎన్నికల నామినేషన్ చివరి రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.... నామినేషన్ పత్రాల ను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరైనా పత్రాలలో తప్పుడు నివేదిక సమర్పించినట్లైతే 13 తేదీన స్క్రూటినింగ్ లోగా సంబందిత అభ్యర్థులకు సమాచారం అందించి నట్లయితే వారికి సరైన ప త్రాలు అందించే సమయం ఉంటుందని కలెక్టర్ అన్నారు. కావున అధికారులు దాఖలైన నామినేషన్ పత్రాలను ఒకటి కి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థులకు సంక్షిప్త సమాచారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నామినేషన్ వేసిన అభ్యర్థుల నేరచరిత వివరాలను న్యూస్ పేపర్ లలో ప్రచురించేలా చూడాలన్నారు. ఈ సాధారణ ఎన్నికల్లో నిబద్ధతతో పనిచేసి పోటీ చేసే అభ్యర్థులకు ఏ సందేహం కలిగినా జవాబుదారులుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను కోరారు. భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 26 మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి రమాదేవి మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

prajamantalau daily pages 11-11)f_times of varha main (13-2).qxd 11/11/2023 5:32 AM Page 6



## ఇంటింటికి ప్రచారం చేసిన బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి



**సనత్ నగర్ నవంబర్ 10 (ప్రజామంటలు):** సనత్ నగర్ బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ చాచా నెహ్రూ నగర్ ప్రాంతంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన బీ.ఆర్.ఎస్. ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ప్రజలందరు సమిష్టిగా నిర్ణయం తీసుకొని బీజేపీ కి ఓటు వేసి పారదర్శకమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయులు సురేశ్ కుమార్, సుంకపాక రాజు, కృష్ణ, ఉమేశ్, విద్యావతి, సుచరిత, సత్యనారాయణ, శివరామకృష్ణ, అండాలు, శ్రీకాంత్, శ్రీకర్, ఈశ్వర్ బాబు, వెంకట్ రాజు, గుంటి సత్యనారాయణ, కిరీట, వికాస్, సరేశ్, విజయకుమార్, చంద్రపాల్ రెడ్డి, రాజీవ్ దేశ్ పాండే, బొజ్జ నర్సింగ్ రావు, సగత్ వాళ్ వంశీ, పార్శీ పరమేశ్ పాల్గొన్నారు.

# బారీ ర్యాలీలతో నామినేషన్ల దాఖలు

### బీజేపీ నుండి ధర్మపురి అరవింద్

### కాంగ్రెస్ నుండి జువ్వాడి నర్సింగ రావు

కోరుట్ల నియోజకవర్గం లో నేడు రెండు ప్రధాన పార్టీ ల అభ్యర్థులు బీజేపీ నుండి ధర్మపురి అరవింద్, కాంగ్రెస్ నుండి జువ్వాడి నర్సింగా రావు నామినేషన్ లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ స్థానిక సంకల్ప విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తో కలిసి నామినేషన్ వేశారు అనంతరం జరిగిన ర్యాలీ ని ఉద్దేశించి ఈటెల రాజేందర్, అరవింద్ లు మాట్లాడుతూ ఎన్నో బలిదానాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని. వచ్చిన తెలంగాణ లో నీళ్లు,నిధులు నియామకాలు వచ్చాయా అని ప్రశ్నించారు. కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచ ప్రసిద్ధి గాంచినదని గొప్పలు చెప్పుకుంటున్నాడని తానే ఇంజనీర్ గా ప్రాజెక్టు నిర్మించ డ ంలో పాత్ర వహించానని చెప్పుకొన్నాడని కానీ నీ ఇంజనీర్ పనితనం ఇప్పుడే ఏక్కడ అని ప్రశ్నించారు ఈ రోజు ఆ ప్రాజెక్టు పరిస్థితి ప్రష్ణార్థకంగా మారిందని ఏద్దేవా చేశారు. ఈ గడీల పాలన పోవాలంటే బీజేపీ కి ఓటు వేసి అరవింద్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగా రావు ర్యాలీ ని ఉద్దేశించి మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అలాగే రైతు రుణ మాఫీ మేము ప్రకటించిన పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కరీంనగర్ లో బీఆర్ఎస్ రెబల్‌గా నామినేషన్ వేసిన జడ్పీ కో ఆప్షన్స్

### కరీంనగర్ జడ్పీ కో ఆప్షన్ శుక్రుద్దీన్



**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజామంటలు):** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి శుకురోద్దీన్ బాషా తో ముస్లిం లకు 12% రిజర్వేషన్ మరియు దూదేకుల, నూర్బషా కులస్థులకు దూదేకుల ఫెడరేషన్ఇంప్లిమెంట్ చేయకపోవడం తెలంగాణ విభజన ముందు జిఓ 125 ని తొక్కిపెట్టారు. అలాగే దూదేకుల ఆత్మీయ భవనం కొరకు 2ఎకరాలు భూమి 2కోట్ల నిధులు కేటాయించి నప్పటికీ అది కార్యాచరణ జరగలేదు. తెలంగాణ లో దాదాపు 70 లక్షల ముస్లిం జనాభా లో 20 లక్షల దూదేకుల జాతి సమూహం వీరికి ఈ రాష్ట్రం లో చట్ట సభల్లో ఒక్క ఎంఎల్ఏ గాని, ఎంఎల్సి గాని ఏదేని స్టేట్ కార్పొరేషన్ లో చైర్మన్ గాని ఇవ్వలేదు. కనీసం రాష్ట్ర మెంబెర్, డైరెక్టర్ కూడ లేరు వీటిని సాదించాలి అని మేము కోరుతున్నాము.

## నామినేషన్ వేసిన బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు) :** హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి అధికార పార్టీ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా శుక్రవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నామినేషన్ ను హుజురాబాద్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎస్ రాజుకు సమర్పించారు నాలుగు చెట్ల నామినేషన్లను ఆయన దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల ఆమోదంతో నామినేషన్ దాఖలు చేశానని అన్నారు. గతంలో ఉన్న శాసనసభ సభ్యులు నియోజకవర్గ అభివృద్ధి పట్ల శ్రద్ధ వహించకపోవడం వల్ల వెనుకబడిపోయిందని అన్నారు. దానిని పూర్తి చేయడం కోసం సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం వేలకోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని అన్నారు. మాటలు చెప్పడమే కాకుండా వాటిని చేయడమే తన లక్ష్యమని, ఇప్పటివరకు నియోజకవర్గంలోనీ అన్ని గ్రామాలను రెండు రెండు సార్లు పర్యటించడం జరిగిందని, ఎన్నికల సందర్భంగా మరోసారి కూడా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటారని అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు.




ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, నాయకులు కిషన్ రెడ్డి, రవీందర్ రావు, కోడాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీనీ ఎంతో అభివృద్ధి పరిచాం

### ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఈరోజు 8,9,18,19 వార్డులలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీకి అత్యధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని 20 వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని అంతర్గత రోడ్లు, మురికి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీళ్లు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, ఎల్లమ్మ చెరువు మరమ్మత్తులు, ఇండోర్ స్టేడియం, డిగ్రీ కాలేజ్, ఉమెన్స్ హాస్టల్ భవనం, టిటిసి భవనం, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, దవాఖాన భవన నిర్మాణం, సోషల్ వెల్ఫేర్ గురుకుల భవనం, ఎస్టీ గురుకుల భవనం, షాపింగ్ కాంప్లెక్స్, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం, పాలిటెక్నిక్ కాలేజ్, డంపింగ్ యార్డ్, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం, పంచాయతీరాజ్ రోడ్లు, నర్సరీ నిర్మాణం,మార్కెట్, బంజారా భవన్, షాదీఖానా, మాతా శిశు సంరక్షణ కేంద్రం, వ్యవసాయ మార్కెట్, ఏసీబీ కార్యాలయం, గ్రంధాలయ భవనం, టీఎన్జీవో భవనం, భవన నిర్మాణ కార్మిక సంఘం,





ఎంపీడీవో కార్యాలయం, జర్నలిస్టు కాలనీ, గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల కాలనీ, అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ హాల్, ప్రెస్ క్లబ్ దగ్గర కమ్యూనిటీ హాల్, వివిధ రోడ్లు, మున్సిపల్ పార్క్, హెల్త్ సబ్ సెంటర్, స్కూల్ మరమ్మత్తులు అలాగే ఆసరా పథకం కింద పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, రైతుబంధు పథకం ద్వారా నిధులు, రైతు బీమా పథకం ద్వారా లబ్ధిదారులకు పంపిణీ, గొర్రెల పంపిణీ, దళిత బంధు, కంటి వెలుగు ద్వారా పరీక్షలు, ఆరోగ్యశ్రీ పథకం, కేసీఆర్ కిట్ అందిస్తున్నామని తెలిపారు. పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బీజేపీ అభ్యర్థి తరపున రెండవ ధపా నామినేషన్ దాఖలు



**సనత్ నగర్ నవంబర్ 10 ( ప్రజామంటలు):** సనత్ నగర్ బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తరపున రెండవ ధపా నామినేషన్ పత్రాలను పలువురు బీజేపీ నాయకులు శుక్రవారం సికింద్రాబాద్ జీహెచ్ఎమ్సీ నార్త్ జోన్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి అందచేశారు. రెండవ ధపా నామినేషన్ పత్రాలను నాయకులు వి. దయానంద్ రావు, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, షేక్ గౌస్ లు ప్రపోజ్ చేసిన పత్రాలను దాఖలు చేశారు.

## వరంగల్ లో గాయత్రి బ్యాంక్ 28వ శాఖ ప్రారంభం



**వరంగల్ నవంబర్ 10 (ప్రజామంటలు):** గాయత్రి బ్యాంకు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ, వినియోగదారుల ఆర్థిక ప్రగతి చేయుతనిస్తుందని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జి. మదన గోపాలస్వామి అన్నారు. వరంగల్ పోచమ్మ మైదానం లో గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 28వ శాఖను బ్యాంక్ అధ్యక్షులు ముత్యాల లక్ష్మణ్ రెడ్డి, జి. మదన గోపాలస్వామి లు కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ హెడ్ అనుప్ ఆదర్శ్, సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ఎన్. సాంబయ్య ముఖ్య అతిథిగా పాల్గొని బ్యాంకు లోని వివిధ విభాగాలను ప్రారంభించారు. బ్యాంకు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పుర: ప్రముఖులు, వ్యాపారులు, సహకార అధికారులు, బ్యాంకు పాలక వర్గ సభ్యులైన ఎమ్. సౌజన్య, ఎ. రాజిరెడ్డి, ఎ. సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి, విజయ్, జి.గంగాధర్, వి. మాధవి, ఆర్. సతీష్, ఎస్.రవి కుమార్, ఇతర సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హుస్నాబాద్ ఎంఎల్ఏ వైఫల్యాలపై కాంగ్రెస్ చార్జి షీట్ వేస్తున్నాం

### హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ నవంబర్ 10 (ప్రజామంటలు):** హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వైఫల్యాలపై, ప్రజలకు అవగాహన కల్పించటం కోసమే చార్జి షీట్ విడుదల చేస్తున్నట్లు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్ర వారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నం కాంగ్రెస్ పార్టీ 7 మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాలనా వైఫల్యాలపై చార్జిషీటు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమర్థత ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాలన లో హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధి కుంటపడింది అని అన్నారు. నియోజక వర్గంలో పేద వాళ్లకు ఒక్క డబుల్ బెడ్ రూం కట్టివ్వ లేదన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయక పోగా, భూ నిర్వాసితులను ఆడా, మగా అని చూడకుండా దురుసుగా ప్రవర్తించి, అర్థ రాత్రి లాఠీ చార్జ్ లు చేసి, అరెస్ట్ చేసి చేతులకు బేడీలు వేసిన ఘనత సతిష్ కుమార్ దేనని అన్నారు. వ్యవసాయాధారిత మైన ఈ ప్రాంతం లో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. వ్యవసాయ గిడ్డంగుల సామర్థ్యం పెంచే ప్రయత్నం చేయలేదన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో గిరిజన సంక్షేమ కోసం ఏమెల్యే కృషి చేయలేదన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం విషయం లో హుస్నాబాద్ నియోజక వర్గం వెనుక బడిందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తో విసిగి పోయిన ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలన ుకుంటున్నారని, ఏ గ్రామానికి వెళ్ళినా కాంగ్రెస్ పార్టీకి, తనకు అనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాల పై మాట్లాడితే వ్యక్తి గతంగా తీస్కుంటున్నారని, ఎమ్మెల్యే సమర్థుడు అయితే ఎందుకు



హుస్నాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేక పోతున్నారో బదులివ్వమని అడిగారు. బిజెపి, బిఆర్ఎస్ వేరు కాదని, వారి ఉద్దేశం వేముల వాడ, సిరిసిల్ల, మాన కొండూరు నియోజక వర్గాల్లో పరిస్థితులు చూస్తే అర్థమవుతుంది అని అన్నారు. హుస్నాబాద్ ను సెంటిమెంట్ గా తీస్కొని ఇక్కడ ముఖ్యమంత్రి సభ నిర్వహించారని, డెవలప్ మెంట్ మాత్రం సిద్దిపేట, గజ్వేల్ కు పరిమితమైందని అన్నారు. ఎమ్మెల్యేకు నిజంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రేమ ఉంటే, ఇంకా తన ఓటు హక్కును హుజురాబాద్ నియోజకవర్గ నుండి ఎందుకు ఇక్కడికి మార్చుకోలేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు దగ్గర కుర్చీ వేసుకుని పూర్తి చేస్తానన్న కేసీఆర్, ఎందుకు ప్రాజెక్టు పూర్తి చేయలేక పోయారు అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు హుస్నాబాద్ నియోజక వర్గం లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. ఎంపి గా గెలిపించి పార్ల మెంటుకు పంపిస్తే, తెలంగాణ రాష్ట్ర సాధన లో కీలక పాత్ర పోషించానని, అలాగే ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, ఏడు మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాయికల్ లో నాటుసారా స్వాధీనం



**జగిత్యాల నవంబర్ 10 (ప్రజా మంటలు) :** జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, పి.శ్రీధర్ ఆధ్వర్యంలో రాయికల్ మండలంలోని కుర్మపల్లి గ్రామ శివారులో నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తి దగ్గర 15 లీటర్ల నాటుసారాను ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొన్నట్లు అబ్కారీ పోలీసులు తెలిపారు. తదుపరి ఆ వ్యక్తిని విచారించి అతను నాటుసారా తయారు చేసే కుర్మపల్లి మరియు సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలోని ప్రదేశానికి వెళ్లి (20) కేజీల పటికను (50) కేజీ ల బెల్లాన్ని సీజ్ చేసి (800) లీటర్ల బెల్లం పానకంను అక్కడే ధ్వంసం చేశారు. ఈ తనిఖీలలో జగిత్యాల ఎక్సైజ్ సి.ఐ. యస్. ప్రభాకర్ రెడ్డి, యస్.ఐ. రవి మరియు సిబ్బంది రమేష్, భీరయ్య సంతోష్ లు పాల్గొన్నారు.

## సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా గంప కరుణాకర్



**జగిత్యాల నవంబర్ 10 (ప్రజా మంటలు) :** స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా గంప కరుణాకర్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారిచేయగా జిల్లా ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి నీలిమ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రసాద్ వారికీ నియామక పత్రం అందజేశారు. వీరి నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్. రామకృష్ణ, కోశాధికారి కె చంద్ర మోహన్, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసారు.

## కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన నామినేషన్ దాఖలు..



**సికింద్రాబాద్, నవంబర్ 10 ( ప్రజామంటలు) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్తిగా పోటీ చేస్తున్న కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం తన నామినేషన్ను దాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి ఊరేగింపుగా వెళ్ళిన కూన శ్రీశైలం గౌడ్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందచేశారు. ఈసందర్బ ంగా హైదరాబాద్ జిల్లా బీజేపీ ఓబీసీ సమైఖ్య అధ్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న చిత్రం 'సత్యభామ'



కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న చిత్రం 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు. అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. దీపావళి పండుగ సందర్భంగా శుక్రవారం 'సత్యభామ' టీజర్ విడుదల చేశారు. ఓ అమ్మాయి హత్య కేసును ఛేదించే క్రమంలో సత్యభామ ఎదుర్కొన్న ఇబ్బందులు ఏమిటి? అన్న ఇతివృత్తంతో ఈ సినిమా రూపొందినట్టు టీజర్ చూస్తే తెలుస్తోంది.

హత్యకు గురైన ఓ యువతిని రక్షించే క్రమంలో ఆమె ప్రాణాలు కాపాడలేకపోతుంది పోలీస్ ఆఫీసర్ సత్యభామ. అప్పటి నుంచి ఆమె గిల్టీ ఫీలింగ్ తో బాధపడుతుంటుంది. పై అధికారులు సత్య..ఈ కేసు నీ చేతుల్లో లేదు అని చెబితే..కానీ ఆ ప్రాణం నా చేతుల్లోనే పోయింది సార్ అంటుంది సత్య. అమాయకురాలైన యువతిని చంపిన హంతకుల వేట మొదలుపెడుతుంది సత్యభామ. ఈ వేటను మన ఇతిహాసాల్లో నరకాసుర వధ కోసం యుద్ధరంగంలో అడుగుపెట్టిన సత్యభామ సాహసంతో పోల్చుతూ ప్లే అయ్యే బ్యాక్ గ్రౌండ్ సాంగ్ ఆకట్టుకుంది. ఈ కేసును క్లోజ్ చేసేది లేదన్న సత్యభామ...యువతి హత్యకు కారణమైన హంతకులను చట్టం ముందు నిలబెట్టిందా లేదా అనే అంశాలతో టీజర్ ఆసక్తికరంగా ముగిసింది. ప్రకాష్ రాజ్, నవీన్ చంద్ర కీలక పత్రాలు పోషిస్తున్న ఏ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.

# షమీని నేను నటి పెళ్లి చేసుకుంటాను : పాయల్ ఘోష్



ఫాస్ట్ బావెర్ మహమ్మద్ షమీ ఇప్పుడు భారత జట్టులో ఒక కీలక ఆటగాడిగా సంచలనం సృష్టిస్తున్నాడు. కేవలం నాలుగు మ్యాచుల్లో 16 వికెట్లు తీసుకొని మొత్తం వరల్డ్ కప్ మ్యాచులలో 45 వికెట్లు తీసుకుని ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్ గా అగ్రస్థానంలో వున్నాడు. క్రికెట్ పక్కన పెడితే షమీకి ఒక బాలీవుడ్ నటి పెళ్లి చేసుకుంటాను అంటూ సంచలన కామెట్స్ చేసింది. ఆ నటి ఎవరంటే..

భారత క్రికెట్ జట్టులో ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ షమీ ఒక సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. మొదటి నాలుగు మ్యాచ్ లలో ఆడకపోయినా, తరువాత అతనికి చాన్సు వచ్చింది, అప్పుడు తన సత్తా ఏంటో చూపించాడు. నాలుగు మ్యాచుల్లో మొత్తం 16 వికెట్లు పడగొట్టడమే కాకుండా, వరల్డ్ కప్ లో ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్‌గా తన పేరు నమోదు చేసుకున్నాడు. ఇంతకు ముందు వున్న ఫాస్ట్ బౌలర్లు జవగల్ శ్రీనాథ్, జహీర్ ఖాన్‌లను షమీ ఇప్పుడు దాటిపోయాడు. మొత్తం వరల్డ్ కప్ మ్యాచులలో 45 వికెట్లు తీసుకున్నాడు. ఇతను కేవలం 14 మ్యాచులు ఆది ఈ 45 వికెట్లు తీసుకున్నాడు. ఇంతకు ముందు 44 వికెట్లు తీసుకొని జవగల్ శ్రీనాథ్, జహీర్ ఖాన్ లు అగ్రస్థానంలో ఉండేవారు.

ఇక క్రికెట్ ని పక్కన పెడితే, మహమ్మద్ షమీ కి పెళ్లి చేసుకుంటాను అని ఒక బాలీవుడ్ నటి 'ఎక్స్' (ఇంతకు ముందు ట్విట్టర్) లో పోస్ట్ పెట్టింది. అయితే ఒక షరతు కూడా పెట్టింది ఆ నటి. ఇంతకు ఆమె ఎవరు అనుకుంటున్నారా, తెలుగు సినిమా 'ప్రయాణం' లో మంచు మనోజ్ పక్కన నటించి సినిమా అరగేంట్రం చేసిన పాయల్ ఘోష్. ఆ తరువాత కొన్ని తెలుగు సినిమాలు, హిందీ సినిమాలు చేసింది పాయల్ ఘోష్. ఇప్పుడు రాజకీయ నాయకురాలు కూడా ఆమె.

ఆమె 'ఎక్స్' లో షమీ ని పెళ్లి చేసుకుంటాను అని ఒక పోస్ట్ పెట్టి, షరతు కూడా పెట్టింది. అదేంటి అంటే, నువ్వు ఇంగ్లీష్ బాగా నేర్చుకుంటే నిన్ను పెళ్లి చేసుకుంటాను అని. అయితే ఈ పోస్ట్ కి షమీ ఇంకా ఎటువంటి సమాధానం చెప్పలేదు. షమీ హసిన్ జహాన్ అనే ఆమెని వివాహం చేసుకున్నాడు, కానీ వారిద్దరి మధ్య కొంచెం వైషమ్యాలు రావటంతో వారిద్దరూ ఇప్పుడు న్యాయపరంగా విడిపోవడానికి చూస్తున్నారు. ఇటువంటి సమయంలో పాయల్ ఘోష్ ఈ పోస్ట్ పెట్టి ఒక సంచలనం సృష్టించిందనే చెప్పాలి. ఇప్పుడు ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. దీని మీద నెటిజన్స్ విపరీతంగా కామెంట్స్ పెడుతున్నారు.

# 'మంగళవారం' ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకలకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్



అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ఈ చిత్రానికి అజయ్ భూపతి క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర వీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి, గునుపాటి, సురేష్ వర్మ కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 17న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నెల 11, శనివారం హైదరాబాద్ జె.ఆర్.సి. కన్వెన్షన్ సెంటర్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. అలాగే అల్లు అర్జున్ ఆర్మీ ఆధ్వర్యంలో ఈ వేడుక జరగనుంది.

ఇప్పటికే ట్రైలర్ నెట్టింట హల్‌చల్ చేస్తోంది. విడుదలైన మూడు పాటలకు స్పందన బావుంది. 'ఆర్ఎక్స్ 100' తరహాలో మరోసారి డిఫరెంట్ కంటెంట్‌తో, కమర్షియల్ బేస్డ్ సినిమాతో అజయ్‌భూపతి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.

## చిలకలగూడ మస్జీద్‌లో గుర్రం పవన్ ప్రచారం



**సనత్ నగర్, నవంబర్ 10 ( ప్రజామంటలు):** సనత్ నగర్ బీ.ఆర్.ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు మద్దతుగా శుక్రవారం స్థానిక నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చిలకలగూడ లోని మస్జీద్ ఈ జమీల్ ఉస్మాన్ లో మత పెద్దలను కలసిన పద్మారావునగర్ బీ.ఆర్.ఎస్ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ బీ.ఆర్.ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పద్మారావునగర్ బీ.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# తప్పిపోయిన పాపను వెతకడంలో సాయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : సన్నీలియోన్



"అనుష్క మిస్ అయ్యింది.. ఆమెను వెతకడంలో సాయం చేయండి' అంటూ బుధవారం ఉదయం సన్నీలియోన్ ఇన్ స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే! కనిపించకుండాపోయిన తన పనిమనిషి కుమార్తె అనుష్క గురించి ఆమె పెట్టిన పోస్ట్ ఇది. 'తొమ్మిదేళ్ల వయసున్న అనుష్క జోగేశ్వరి వెస్ట్ బెహ్రామ్ బాగ్‌లో నవంబర్ 8న సాయంతం మిస్ అయింది. పాప తల్లిదండ్రుల ఆవేదన చూస్తుంటే నాకెంతో బాధగా ఉంది. ఆమెను వెతికి తీసుకొచ్చిన వారికి రూ.50000 నగదు విరాళం ఇస్తాను' అని సన్నీలియోన్ తన పోస్ట్‌లో వెల్లడించారు. అంతే కాదు ముంబయి పోలీస్ విభాగానికి కూడా ట్యాగ్ చేశారు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. బాలీవుడ్‌కు చెందిన పలువురు సెలబ్రిటీలు, నెటిజన్లు.. ఆమె పోస్ట్‌ను వైరల్ చేశారు.

తాజాగా 'అనుష్క దొరికింది' అంటూ సన్నీ మరో పోస్ట్ చేశారు. తప్పిపోయిన పాపను వెతకడంలో సాయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. 'మన ప్రార్థనలకు సమాధానం దొరికింది! ఆ కుటుంబానికి భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. ముంబయి పోలీసులకు థ్యాంక్యూ. 24 గంటల్లోనే అనుష్క తిరిగి మా వద్దకు చేరింది. ఆమె కోసం నేను పెట్టిన పోస్ట్‌ను షేర్ చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు" అని ఆమె పేర్కొన్నారు. తన ఇంట్లో పనిచేసే వ్యక్తి బిడ్డ మిస్ అయిందని, ఆమెను వెతికి పట్టుకోవడానికి సన్నీ లియోన్ పడిన తపన చూసి ఆమె మంచి మనసుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

## క్రికెటర్ శుభ్ మన్ గిల్‌తో డేటింగ్‌లో ఉన్న ఆ సారాని నేను కాదు : సారా అలీఖాన్



ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు, నటుడు కరణ్ జోహార్ తన షో 'కాఫీ విత్ కరణ్' ఇంకో సీజన్ మొదలెట్టారు. ఇది డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రసారం అవుతోంది. ఈవారం అతని షోలో సారా అలీఖాన్, అనన్యా పాండే సందడి చేశారు. అయితే ఈ షో ప్రోమో ఒకటి విడుదల చేశారు. అందులో కరణ్ జోహార్ కొన్ని ప్రశ్నలు సరదాగా అడిగాడు, దానికి సమాధానం కూడా వాళ్లిద్దరూ అంతే సరదాగా, చలాకీగా చెప్పుకొచ్చారు. సారా, నువ్వు ప్రముఖ క్రికెటర్ శుభ్ మన్ గిల్‌తో డేటింగ్‌లో ఉన్నావా, వార్తలు వస్తున్నాయి అని కరణ్ జోహార్ సారా అలీఖాన్‌ని అడిగినప్పుడు ఆమె నవ్వుతూ, నేను ఆ సారాని కాదు అని చెప్పింది. "ప్రపంచం మొత్తం రాంగ్ సారా వెనకాల పడుతోంది, మీరందరూ చాలా తప్పుగా అర్థం చేసుకుంటున్నారు," అని చెప్పింది సారా అలీ ఖాన్. ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్, గిల్ డేటింగ్ చేస్తున్న విషయం వార్తల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. అందుకే ఈ ప్రశ్న కరణ్ కావాలనే సారా అలీ ఖాన్ ని అడిగినట్టుగా తెలుస్తోంది. దానికి సమాధానం కూడా అంతే సరదాగా సారా అలీఖాన్ చెప్పింది. అలాగే ఇంకొక నటీమణి అనన్యా పాండే కూడా ఈ షోలో సారా అలీఖాన్ తో వచ్చింది. ఆమె ఆదిత్య రాయ్ కపూర్ ని డేటింగ్ చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. దాని మీద కరణ్ పరోక్షంగా అడిగితే, ఆమె కూడా అదే పద్ధతిలో ఆదిత్య రాయ్ కపూర్ గురించి చెప్పకనే చెప్పింది. ఇలా ఈ ఇద్దరూ ఆ షోలో సందడి చేస్తూ, అల్లరి కూడా చేశారు. ఇంకా వారిద్దరి గురించి చాలా విషయాలు కరణ్ అడిగితే, వాళ్లిద్దరూ తమదైన రీతిలో సమాధానాలు చెప్పారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com